ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు ,
జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి
పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts
సంపుటి - 02 సంచిక -189 | పేజీలు - 8 వెల - 03/- | శుక్రవారం17 అక్టోబర్ 2025




# డబుల్ ఇంజిన్ సర్కార్‌తో
# ప్రగతి పరుగులు

## చంద్రబాబు, పవన్ విజన్ అద్భుతం..
## ఏపీకి అండగా ఉంటాం : ప్రధాని మోదీ



**కర్నూలు జిల్లా నన్నూరులో ప్రధాని మోదీ భారీ బహిరంగ సభ**

- రూ.13,429 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు వర్చువల్ శ్రీకారం
- డబుల్ ఇంజిన్ సర్కార్‌తో ఏపీలో శరవేగంగా అభివృద్ధి అని వెల్లడి
- చంద్రబాబు, పవన్ కల్యాణ్ నాయకత్వాన్ని కొనియాడిన ప్రధాని
- వికసిత్ భారత్' లక్ష్య సాధనలో ఏపీ కీలక భాగస్వామి అని ప్రశంస
- రాయలసీమ అభివృద్ధికి తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని హామీ

## శ్రీశైల మల్లన్నసేవలో
# నరేంద్రుడు





8లో.

ఆంధ్రప్రదేశ్‌లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసికట్టుగా పనిచేయడంతో అభివృద్ధి పరుగులు పెడుతోందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ రూపంలో రాష్ట్రానికి శక్తిమంతమైన నాయకత్వం లభించిందని, ఈ డబుల్ ఇంజిన్ సర్కార్ పాలనలో గత 16 నెలలుగా ఏపీ అపూర్వ ప్రగతి సాధిస్తోందని ప్రశంసించారు. గురువారం కర్నూలు జిల్లా నన్నూరు వద్ద నిర్వహించిన 'సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్' భారీ బహిరంగ సభలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ పాల్గొన్నారు.



మిగతా 2లో.

## కేంద్రం సహకారంతోనే సూపర్ సిక్స్ సూపర్ హిట్



- కర్నూలు సభలో ప్రధాని మోదీపై సీఎం చంద్రబాబు ప్రశంసలు
- డబుల్ ఇంజన్ సర్కార్‌తో ఏపీకి పెట్టుబడుల వెల్లువన్న ముఖ్యమంత్రి
- జీఎస్టీ 2.0తో ప్రతి కుటుంబానికి ఏడాదికి రూ.15 వేల ఆదా అని వెల్లడి
- త్వరలోనే రాయలసీమలో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేస్తామని హామీ

2లో.

## మోదీ ఒక కర్మయోగి..



- ఆయన రెండు తరాలను నడుపుతున్నారు: పవన్ కల్యాణ్
- ప్రధాని మోదీపై పవన్ కల్యాణ్ ప్రశంసల వర్షం
- ఫలితం ఆశించని కర్మయోగి మోదీ అని కితాబు
- కూటమి ప్రభుత్వం కనీసం 15 ఏళ్లు కొనసాగాలని ఆకాంక్ష

2లో.

## "నమో అంటే విజయమే"



- సభలో ప్రధాని మోదీపై మంత్రి లోకేశ్ ప్రశంసలు
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలది డబుల్ ఇంజిన్ కాదు, బుల్లెట్ ట్రైన్ సర్కార్ అని వ్యాఖ్య
- నరేంద్ర మోదీ పేరుకు విజయం అన్నదే అర్థమని కితాబు
- ప్రధాని సహకారంతోనే విశాఖ ఉక్కు రైల్వే జోన్ సాధ్యమయ్యాయని వెల్లడి

# డబుల్ ఇంజిన్ సర్కార్‌తో ప్రగతి పరుగులు





### రూ.13,429 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం

ఈ పర్యటన సందర్భంగా ప్రధాని మోదీ రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన, చేపట్టనున్న రూ.13,429 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులకు వర్చువల్ విధానంలో ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. విద్యుత్, రైల్వే, జాతీయ రహదారులు, రక్షణ రంగాలకు చెందిన ఈ ప్రాజెక్టులు రాష్ట్రంలో కనెక్టివిటీని బలోపేతం చేస్తాయని, పరిశ్రమలకు ఊతమిచ్చి ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తాయని ఆయన వివరించారు. ముఖ్యంగా ఈ ప్రాజెక్టుల వల్ల కర్నూలుతో పాటు పరిసర ప్రాంతాలకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని తెలిపారు.

### చంద్రబాబు, పవన్‌లపై ప్రశంసల వర్షం

రాష్ట్ర నాయకత్వంపై ప్రధాని మోదీ ప్రశంసలు కురిపించారు. "ఏపీలో విజన్ ఉన్న చంద్రబాబు, పవన్ కల్యాణ్ లాంటి నేతలు ఉన్నారు. వారికి కేంద్ర ప్రభుత్వ పూర్తి సహకారం కూడా ఉంది. వీరి నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో ముందుకు దూసుకెళుతోంది" అని అన్నారు. ఏపీ అభివృద్ధికి కేంద్రం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. తెలుగులో "సోదర సోదరీమణులకు నమస్కారం" అంటూ ప్రసంగాన్ని ప్రారంభించిన మోదీ, అహోబిళం, మహానంది, మంత్రాలయం స్వాముల ఆశీస్సులు కోరుకుంటున్నట్లు తెలిపారు. తన జన్మస్థలమైన గుజరాత్‌లోని సోమనాథుడిని, కాశీ విశ్వనాథుడిని, శ్రీశైలం మల్లికార్జున స్వామిని స్మరించుకున్నారు.

### డబుల్ ఇంజిన్ సర్కార్‌తో ప్రగతి పరుగులు

ఢిల్లీ, అమరావతి కలిసి పనిచేస్తుండటంతో అభివృద్ధి వేగంగా సాగుతోందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. "గత 16 నెలల్లో డబుల్ ఇంజిన్ సర్కార్ కారణంగా ఏపీ అనూహ్య ప్రగతి సాధిస్తోంది. 2047 నాటికి మన దేశం వికసిత భారత్‌గా మారాలన్న లక్ష్యంలో ఆంధ్రప్రదేశ్ తన వంతు కీలక సహకారం అందిస్తోంది. 21వ శతాబ్దం 140 కోట్ల భారతీయులది" అని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజలే ప్రాధాన్యంగా తమ ప్రభుత్వ నిర్ణయాలు ఉంటాయని, అభివృద్ధే తమ విధానమని స్పష్టం చేశారు.

### రాయలసీమ అభివృద్ధికి పెద్దపీట

ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందాలంటే రాయలసీమ అభివృద్ధి చాలా ముఖ్యమని ప్రధాని నొక్కిచెప్పారు. ఈ ప్రాంత యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు పలు ప్రాజెక్టులు చేపడుతున్నట్లు తెలిపారు. ముఖ్యంగా ఓర్వకల్లు, కొప్పర్తిలలో ఏర్పాటు చేస్తున్న పారిశ్రామిక కారిడార్లు రాయలసీమ రూపురేఖలను మారుస్తాయని, ఇక్కడ పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆయన వివరించారు.

### పెట్టుబడులకు స్వర్గధామంగా ఏపీ

ఆంధ్రప్రదేశ్, భారతదేశ అభివృద్ధిని ప్రపంచమంతా గమనిస్తోందని ప్రధాని అన్నారు. గూగుల్ లాంటి ప్రపంచ ప్రఖ్యాత సంస్థ ఏపీలో భారీ పెట్టుబడి పెట్టేందుకు ముందుకు వచ్చిందని గుర్తుచేశారు. "అమెరికా వెలుపల తమ అతిపెద్ద పెట్టుబడిని ఏపీలో పెడుతున్నట్లు గూగుల్ సీఈఓ స్వయంగా చెప్పారు. విశాఖలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) హబ్, డేటా సెంటర్, సబ్-సీ కేబుల్ వంటి భారీ ప్రాజెక్టులు రాబోతున్నాయి. ఈ సబ్-సీ కేబుల్ వ్యవస్థకు విశాఖ గేట్‌వేగా మారనుంది" అని మోదీ తెలిపారు.

### ఇంధన రంగంలో ఏపీ కీలక పాత్ర

దేశ ఇంధన భద్రతలో ఏపీ కీలక పాత్ర పోషిస్తోందని ప్రధాని కొనియాడారు. గతంలో దేశంలో విద్యుత్ సంక్షోభాలు ఉండేవని, ఇప్పుడు తమ ప్రభుత్వం క్లీన్ ఎనర్జీ ఉత్పత్తిలో రికార్డులు సృష్టిస్తోందని అన్నారు. దేశంలో తలసరి విద్యుత్ వినియోగం 1400 యూనిట్లకు పెరిగిందని, ప్రతి ఇంటికి, పరిశ్రమకు సరిపడా విద్యుత్ అందుబాటులో ఉందని చెప్పారు. చిత్తూరు ఎల్పీజీ బాట్లింగ్ ప్లాంట్ రోజుకు 20 వేల సిలిండర్లు నింపే సామర్థ్యంతో పనిచేస్తోందని, సహజవాయువు పైప్‌లైన్‌తో 15 లక్షల ఇళ్లకు గ్యాస్ సరఫరా అవుతుందని వివరించారు.

## మోదీ ఒక కర్మయోగి.. : పవన్ కల్యాణ్




ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఏ విధమైన ఫలితాలూ ఆశించకుండా దేశం కోసం పనిచేసే ఒక కర్మయోగి అని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కొనియాడారు. దేశ సేవే లక్ష్యంగా ప్రధాని ముందుకు సాగుతున్నారని ఆయన ప్రశంసించారు. కర్నూలు శివారు నన్నూరు వద్ద నిర్వహించిన 'సూపర్ జీఎస్టీ- సూపర్ సేవింగ్స్' బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, "ప్రధాని మోదీ కేవలం దేశాన్ని మాత్రమే కాకుండా, ఏకంగా రెండు తరాలను ముందుకు నడిపిస్తున్నారు. ఆత్మనిర్భర్ భారత్ వంటి కార్యక్రమాలతో దేశం తలెత్తుకునేలా చేశారు. భారత పతాకానికి ఉన్న పౌరుషంలాగే, ప్రపంచ పటంలో దేశ ప్రతిష్ఠను ఆయన నిలబెట్టారు" అని అన్నారు.

కూటమి బలోపేతంపై కూడా పవన్ కీలక వ్యాఖ్యలు చేశారు. "మన కూటమి ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా తట్టుకుని నిలబడాలి. కనీసం 15 ఏళ్లకు తక్కువ కాకుండా బలంగా కొనసాగాలి" అని ఆయన ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఒక తరం భవిష్యత్తు కోసం ఆలోచించే గొప్ప నాయకుడని కీర్తించారు. ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు నాయకత్వంలో తామంతా సమష్టిగా పనిచేస్తామని, రాబోయే తరాల ఆకాంక్షలను నెరవేర్చేందుకు కృషి చేస్తామని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.

## కేంద్రం సహకారంతోనే సూపర్ సిక్స్ సూపర్ హిట్

ఎన్డీఏ డబుల్ ఇంజన్ సర్కార్ తో ఆంధ్రప్రదేశ్ కు రెట్టింపు ప్రయోజనాలు దక్కుతున్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. ప్రధాని మోదీ సహకారంతో రాష్ట్రానికి అత్యధిక పెట్టుబడులు వస్తున్నాయని అన్నారు. గురువారం కర్నూలులో ఏర్పాటు చేసిన సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్, బచత్ ఉత్సవ్ బహిరంగ సభలో సీఎం ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. జీఎస్టీ 2.0 సంస్కరణలతో దేశ ప్రగతి వేగాన్ని పెంచటంలో ప్రధాని మోదీ కీలక నిర్ణయం తీసుకున్నారని సీఎం ప్రశంసించారు.

### మోదీ 21వ శతాబ్దపు నేత

ప్రధాని నరేంద్ర మోదీని '21వ శతాబ్దపు నేత'గా అభివర్ణించిన చంద్రబాబు, ఆయన నాయకత్వ పటిమను కొనియాడారు. ముఖ్యమంత్రిగా, ప్రధానమంత్రిగా 25 ఏళ్ల ప్రజాసేవను పూర్తి చేసుకున్న మోదీకి అభినందనలు తెలిపారు. తాను ఎందరో ప్రధానులను చూశానని, కానీ మోదీలా విశ్రాంతి లేకుండా అంకితభావంతో పనిచేసే ప్రగతిశీల నేతను చూడలేదని అన్నారు.

"సరైన సమయంలో, సరైన చోట, సరైన నేతగా ప్రధాని స్థానంలో మోదీ ఉన్నారు. ఆయన తీసుకువచ్చిన సంస్కరణలు దేశానికి గేమ్ చేంజర్లుగా మారాయి," అని చంద్రబాబు వ్యాఖ్యానించారు. మోదీ సంకల్పం వల్లే 11 ఏళ్ల క్రితం 11వ స్థానంలో ఉన్న భారత ఆర్థిక వ్యవస్థ నేడు ప్రపంచంలో 4వ స్థానానికి చేరిందని, 'వికసిత్ భారత్' లక్ష్యంతో 2047 నాటికి దేశం సూపర్ పవర్‌గా అవతరిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. సైనికపరంగా 'ఆపరేషన్ సింధూర్' ద్వారా భారత్ సత్తాను ప్రపంచానికి చాటారని గుర్తుచేశారు."ఈ సంస్కరణల ద్వారా ప్రతి కుటుంబానికి ఏడాదికి సుమారు రూ.15 వేల వరకు ఆదా అవుతుంది. విద్యార్థులు, రైతులు, చిరు వ్యాపారులు, కార్మికులు ఇలా సమాజంలోని అన్ని వర్గాలకూ ప్రయోజనం చేకూరుతోంది," అని చంద్రబాబు పేర్కొన్నారు. దసరా నుంచి దీపావళి వరకు జీఎస్టీ సంస్కరణలను పండుగలా నిర్వహిస్తున్నామని, రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే 98 వేల అవగాహన కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. 'బచత్ ఉత్సవ్' కాస్తా ఇప్పుడు ప్రజల 'భరోసా ఉత్సవ్'గా మారిందని ఆయన హర్షం వ్యక్తం చేశారు.కేంద్రం అండతో రాష్ట్రం ప్రగతి పథంలోడబుల్ ఇంజన్ సర్కార్ వల్ల రాష్ట్రానికి కలుగుతున్న ప్రయోజనాలను చంద్రబాబు ప్రత్యేకంగా ప్రస్తావించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'సూపర్ సిక్స్'



పథకాలు కేంద్ర ప్రభుత్వ సహకారంతోనే 'సూపర్ హిట్' అయ్యాయని స్పష్టం చేశారు. మెగా డీఎస్సీ, పీఎం కిసాన్-అన్నదాత సుఖీభవ, స్త్రీశక్తి, తల్లికి వందనం, దీపం-2.0, పెన్షన్ల పంపిణీ వంటి పథకాలు విజయవంతంగా అమలవుతున్నాయని తెలిపారు. కేంద్రం అండతోనే అమరావతిని నిలబెట్టామని, పోలవరాన్ని గాడిన పెట్టామని, విశాఖ ఉక్కును బలోపేతం చేశామని అన్నారు. ప్రధాని మోదీ ఇచ్చిన 'స్వదేశీ' మంత్రం బ్రహ్మాస్త్రంలా పనిచేస్తుందని, సెమీ కండక్టర్ల నుంచి శాటిలైట్ల వరకు, చిప్‌ల నుంచి షిప్‌ల వరకు ఏపీలోనే తయారు చేసేలా కార్యాచరణ రూపొందించామని వివరించారు.

### కర్నూలుకు హైకోర్టు బెంచ్..

రాష్ట్రానికి పెట్టుబడులు వెల్లువెత్తుతున్నాయని, విశాఖలో ఆర్సెల్లార్ మిట్టల్, 15 బిలియన్ డాలర్లతో గూగుల్ ఏఐ డేటా హబ్, నెల్లూరులో బీపీసీఎల్ రిఫైనరీ వంటి భారీ ప్రాజెక్టులు వస్తున్నాయని చంద్రబాబు తెలిపారు. రాయలసీమ అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, త్వరలోనే ఇక్కడ హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేయనున్నట్లు సభాముఖంగా ప్రకటించారు.

రాయలసీమలో స్టీల్, స్పేస్, డిఫెన్స్, ఏరోస్పేస్, ఆటోమొబైల్, ఎలక్ట్రానిక్స్, డ్రోన్ల తయారీ, గ్రీన్ ఎనర్జీ, ఫుడ్ ప్రాసెసింగ్ వంటి పరిశ్రమలు రానున్నాయని వెల్లడించారు. సెమీ కండక్టర్ యూనిట్, క్వాంటం వ్యాలీ ఏర్పాటుకు సహకరించిన ప్రధాని మోదీకి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో విద్యుత్, రైల్వే, హైవే, రక్షణ రంగాలకు చెందిన రూ.13,429 కోట్ల విలువైన ప్రాజెక్టులకు ప్రధాని శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేసినట్లు గుర్తుచేశారు. బీహార్‌లో జరగబోయే ఎన్నికల్లోనూ ఎన్డీఏ కూటమి విజయం సాధిస్తుందని చంద్రబాబు విశ్వాసం వ్యక్తం చేశారు.

## "నమో అంటే విజయమే"

### మోదీపై మంత్రి లోకేశ్ ప్రశంసలు



కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీ, రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలోని ప్రభుత్వాల కలయిక డబుల్ ఇంజిన్ సర్కార్ కాదని, ఇది డబుల్ ఇంజిన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్ అని రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ అభివర్ణించారు. వీరిద్దరి నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి అత్యంత వేగంగా ముందుకు దూసుకెళుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.గురువారం కర్నూలు జిల్లా నన్నూరు వద్ద ఏర్పాటు చేసిన 'సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్' బహిరంగ సభలో మంత్రి లోకేశ్ ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ.. ప్రధాని మోదీపై ప్రశంసల వర్షం కురిపించారు. "నమో అంటే విక్టరీ. ఆయన ఏ కార్యక్రమం చేపట్టినా విజయమే" అని అన్నారు.భారతదేశాన్ని ప్రధాని మోదీ తిరుగులేని శక్తిగా తీర్చిదిద్దుతున్నారని లోకేశ్ కొనియాడారు. గుజరాత్ ముఖ్యమంత్రిగా, దేశ ప్రధానిగా మోదీ 25 ఏళ్ల పాలన పూర్తి చేసుకున్నారని గుర్తుచేశారు. మొదటి ఏడాది నుంచి ఇప్పటివరకు అదే స్ఫూర్తితో పనిచేస్తూ దేశాన్ని ముందుకు నడిపిస్తున్నారని తెలిపారు. "నమో అంటే దేశ ప్రజల నమ్మకం. ప్రజలకు ఆయనపై ఉన్న నమ్మకమే ఆయన బలం" అని పేర్కొన్నారు.ప్రధాని మోదీ అందించిన సహకారం వల్లే విశాఖపట్నం ఉక్కు పరిశ్రమను కాపాడుకోగలిగామని, విశాఖ రైల్వే జోన్‌ను ఏర్పాటు చేసుకోగలిగామని లోకేశ్ ఈ సందర్భంగా గుర్తుచేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో ఆంధ్రప్రదేశ్ శరవేగంగా అభివృద్ధి పథంలో పయనిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. జీఎస్టీ ప్రయోజనాలు, పెట్టుబడులు, పొదుపు పథకాలపై అవగాహన కల్పించేందుకు ఈ సభను ఏర్పాటు చేశారు.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No./2023/87888



# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రపంచ ఆహార దినోత్సవం

**ఆత్మకూరు సుదర్శనం శెట్టి సౌజన్యంతో లైఫ్ పరివర్తన హెచ్ఐవి బాలల కేంద్రానికి ఆహార సరుకుల పంపిణీ**

**ఆకలితో ఉన్నవారికి ఆహారం అనే సమాజం రావాలి: డాక్టర్ రవి కృష్ణ. -ఆహారం వృధా చేయడం సరికాదు: ఆత్మకూరు సుదర్శనం శెట్టి**

**హెచ్ఐవి బాలల లైఫ్ పరివర్తన కేంద్రానికి లయన్స్ క్లబ్ సహకారం కొనసాగిస్తాం: డాక్టర్ గెలివి సహదేవుడు**



**నంద్యాల బ్యూరో, అక్టోబర్ 16, (రిపబ్లిక్ న్యూస్):**గురువారం ప్రపంచ ఆహార దినోత్సవం పురస్కరించుకుని నంద్యాల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సోమేసుల నాగరాజు అధ్యక్షతన స్థానిక ఎస్.ఆర్.బి.సి. కాలనీ సమీపంలో ఉన్న లైఫ్ పరివర్తన హెచ్ఐవి బాలల కేంద్రానికి, నంద్యాల లయన్స్ క్లబ్ వ్యవస్థాపక సభ్యులు ఆత్మకూరు సుదర్శనం శెట్టి సౌజన్యంతో నెల రోజులకు సరిపోయే ఆహార సరుకులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా దాత ఆత్మకూరు సుదర్శనం శెట్టి, లయన్స్ క్లబ్ సీనియర్ సభ్యులు డాక్టర్ సహదేవుడు, ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ ఆకలితో ఉన్నవారికి ఆహారం దొరకదు అన్న పరిస్థితి పూర్తిగా పోవాలని, ఆహారం వృధా చేయరాదనే భావన ప్రతి ఒక్కరిలో రావాలని, ప్రజలకు సరిపడా ఆహార ఉత్పత్తి కోసం స్వయం సమృద్ధి సాధించే దశకు ప్రపంచమంతా చేరుకోవాలన్నదే ప్రపంచ ఆహార దినోత్సవం ప్రధాన ఆశయం అన్నారు. పరివర్తన లైఫ్ సెంటర్ నిర్వాహకులు అబ్రహం కుటుంబం హెచ్ఐవి బాలల సంరక్షణ కోసం చేస్తున్న సేవలు ప్రశంసనీయమన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రవికృష్ణ, డాక్టర్ సహదేవుడు, ఆత్మకూరు సుదర్శనం శెట్టి లతో పాటు,నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేసుల నాగరాజు, కోశాధికారి అమిదేల జనార్ధన్, ఏ.ఎన్.సీ ఆగ్రోస్ నిర్వాహకులు ఆత్మకూరు రవి, లయన్స్ క్లబ్ సభ్యులు వాసు, లైఫ్ పరివర్తన కేంద్రం నిర్వాహకులు అబ్రహం లింకన్, కేంద్రంలో ఆశ్రయం పొందుతున్న హెచ్ఐవి బాలలు పాల్గొన్నారు.

# కరెంటు షాక్ తగిలి యువకుడు మృత

**మృతుడి కుటుంబానికి ఐదు లక్షలు ఇచ్చిన డి విష్ణువర్ధన్ రెడ్డి**





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 16)**
కోడుమూరు నియోజకవర్గం కర్నూలు మండలం మునగాలపాడు గ్రామానికి చెందిన కార్యకర్త అర్జున్ కర్నూలు లో జరిగే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సభ కు మునగాలపాడు గ్రామానికి చెందిన కార్యకర్తలతో పాల్గొన్నారు సభా ప్రాంగణం దగ్గర కరెంట్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతిచెందాడు మరియు ఇద్దరూ గాయాలయ్యారూ అన్న విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ కోడుమూరు ఇంచార్జ్ సీనియర్ నాయకులు కేడీసీసీ బ్యాంకు చేర్మెన్ డి విష్ణువర్ధన్ రెడ్డి వెంటనే సభ నుంచి బయట కు వచ్చి హుటా హుటిన ప్రభుత్వ ఆసుపత్రికి బయలుదేరి వెళ్లి మృతుని కుటుంబాన్ని కలిసి వారిని పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు తన సొంత నిధులు నుంచి(5లక్షల )రూపాయలు చెక్ అందజేశారు అలాగే ఈ రోజు మట్టి ఖర్చులకు (20) వేల రూపాయలు నగదు అందజేశారు కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని వారు తెలిపారు కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదారర్చారు మృతుని కుటుంబానికి తాను ఎప్పుడు అండగా ఉంటానని డి విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు జరిగిన పరిణామం గురించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసికెళ్లి అర్జున్ కుటుంబాన్ని ఆదుకుంటామని ప్రభుత్వ పరంగా కూడా సహాయం అందించే విధంగా చర్యలు తీసుకుంటామని డి విష్ణువర్ధన్ రెడ్డి తెలిపారు

# ప్రపంచ అనస్తీషియా దినోత్సవం సందర్భంగా డాక్టర్ రవికృష్ణ కు సత్కారం

**అక్టోబర్ 16 ప్రపంచ అనస్తీషియా దినోత్సవం**

**నంద్యాల మొట్టమొదటి అనస్తీషియా వైద్య నిపుణులు డాక్టర్ రవి కృష్ణ ను సత్కరించిన ఉపాధ్యాయుల బృందం**



**నంద్యాల బ్యూరో, అక్టోబర్ 16, (రిపబ్లిక్ న్యూస్):**
గురువారం ప్రపంచ అనస్తీషియా దినోత్సవం పురస్కరించుకుని, స్థానిక కళారాధన కార్యాలయంలో నంద్యాల మొట్టమొదటి అనస్తీషియా వైద్య నిపుణులు డాక్టర్ రవి కృష్ణ ను జిల్లా బాషోపాధ్యాయుల సంస్థ అధ్యక్ష కార్యదర్శులు కన్నయ్య, హుస్సేన్ మియా ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత అవ్వారి శేష ఫణి,ఉపాధ్యాయ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి అన్నెం శ్రీనివాసరెడ్డి, బాషోపాధ్యాయుల సంస్థ జిల్లా అధ్యక్షులు కన్నయ్య,ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ 1992లో నంద్యాలకు మొట్టమొదటి అనస్తీషియా వైద్య నిపుణులుగా వచ్చిన డాక్టర్ రవి కృష్ణ గత 33 సంవత్సరాలుగా విశిష్ట అనస్తీషియా వైద్య సేవలు అందించారని కొనియాడారు. కొన్ని వేల శస్త్ర చికిత్సలకు మత్తుమందు ఇచ్చి వివిధ రకాల శస్త్ర చికిత్సల కోసం నగరాలకు నంద్యాల ప్రజలు వెళ్లాల్సిన అవసరం లేకుండా నంద్యాలలోనే జరగడానికి దోహదం చేశారని అన్నారు. మొట్టమొదటి ఎమర్జెన్సీ ఆసుపత్రి సురక్ష ఎమర్జెన్సీ ఆసుపత్రి ఏర్పాటు చేసి 15 సంవత్సరాల పాటు ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగులకు విశేష సేవలు చేశారని గుర్తు చేశారు. కేవలం వైద్యుని గానే కాకుండా కళారాధన వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శిగా నంద్యాల ప్రాంతంలో కళలను విశేషంగా ప్రోత్సహించారని, రచయితగా కథలు,నాటకాలు రాయడమే కాకుండా,నాటక దర్శకులుగా నంద్యాలకు అనేక నంది పురస్కారాలను,వివిధ పరిషత్తు పోటీల రాష్ట్రస్థాయి బహుమతులను తీసుకువచ్చారని, జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులుగా దివ్యాంగులకు నిరంతర సేవలు అందిస్తున్నారని, లయన్స్ క్లబ్ సీనియర్ సభ్యులుగా నిరంతర సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్నారని, జిల్లా, రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలను నంద్యాలలో నిర్వహించి క్రీడలను, క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నారని పేర్కొన్నారు. వీరి కృషికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కళా రత్న హంస పురస్కారం, ఉగాది తెలుగు తల్లి పురస్కారం, కందుకూరి రాష్ట్రస్థాయి తెలుగు నాటక రంగ పురస్కారాలు అందజేసి గౌరవించారని అన్నారు. రాష్ట్ర, జాతీయ స్థాయిలో పలు సంస్థల పురస్కారాలు డాక్టర్ రవి కృష్ణ అందుకున్నారని చెప్పారు.
ఈర్నపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు నరేంద్ర, డాక్టర్ రవి కృష్ణ కు అందజేసిన సన్మాన పత్ర పద్యాలు పాడి వినిపించారు. డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ తాను నంద్యాలలో 1992 లో వచ్చానని, అంతకు ముందు అనస్తీషియా వైద్యులు కర్నూలు నుండి వచ్చేవారని, తాను వచ్చిన తర్వాత స్థానికంగానే అనస్తీషియా వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. ప్రస్తుతం నంద్యాల లో దాదాపు 30 మంది అనస్తీషియా వైద్య నిపుణులు సేవలందిస్తున్నారని తెలిపారు. వైద్యునిగా ఈ సేవలు కొనసాగిస్తూ, కళా, సేవా, క్రీడా రంగాలలో తన కృషిని కొనసాగిస్తానని చెప్పారు. అనస్తీషియా దినోత్సవం రోజు తనను గుర్తుంచుకుని సత్కరించిన ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాషోపాధ్యాయుల సంస్థ ప్రతినిధులు దామోదర్ విశ్వనాథరెడ్డి సుధాకర్ గౌడ్, లింగమయ్య ముస్తఫా, జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎం.పీ.వి. రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని మోడీకి ఘన స్వాగతం పలికిన మంత్రి టి.జి భరత్



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 16)** ఉమ్మడి కర్నూలు జిల్లా పర్యటనకు విచ్చేసిన భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ఉదయం ఓర్వకల్లు ఎయిర్‌పోర్టులో రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టిజి భరత్ ఘనంగా స్వాగతం పలికారు. ఆ తర్వాత శ్రీశైలం పర్యటన ముగించుకొని సూపర్ జీఎస్టీ.. సూపర్ సేవింగ్స్ బహిరంగ సభలో పాల్గొనేందుకు విచ్చేసిన సందర్భంగా నన్నూరు సమీపంలోని హెలిప్యాడ్ వద్ద మరోసారి ప్రధానికి.. మంత్రి టిజి భరత్ స్వాగతం పలికారు. ఈ సభ వేదికగా రూ.13,429 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు మోడీ ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారని టిజి భరత్ తెలిపారు. జీఎస్టీ సంస్కరణల వల్ల కలిగే ప్రయోజనాలు ఆయన ప్రజలకు వివరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఉప్పెనలా ప్రజలు తరలివచ్చి ఎంతో ఆసక్తిగా నరేంద్ర మోడీ సందేశం విన్నారన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ కృషితో రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందుతోందని తెలిపారు. ప్రధాని పర్యటన విజయవంతం చేసిన ప్రజలందరికీ మంత్రి టిజి భరత్ ధన్యవాదాలు తెలిపారు. కార్పొరేటర్లు, బూత్ ఇంచార్జీలు, వార్డు ఇంచార్జీలు, క్లస్టర్ ఇంచార్జీలు, కో క్లస్టర్ ఇంచార్జీలు, యూనిట్ ఇంచార్జీలు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అబ్బర్వర్లు, టిజిబి యూత్, వివిధ కుల సంఘాలు, పలు స్వచ్ఛంద సంస్థలు, టీజీవీ గ్రూప్ ఎంప్లాయిస్, అభిమానులు అందరికీ ఆయన పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మోడీ సభ సక్సెస్ వెనుక వీరందరి సహకారం ఎంతో ఉందని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# ప్రధాని సభ విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక అభినందనలు..

**-కర్నూల్ కమిషనర్ పి విశ్వనాథ్**



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 16)**
ఉమ్మడి కర్నూలు జిల్లా చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పర్యటన మరియు బహిరంగ సభను విజయవంతంగా నిర్వహించడంలో కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ అధికార యంత్రాంగం ప్రదర్శించిన విశేష కృషి, నిబద్ధత వెలకట్టలేనిది. రాత్రింబవళ్ళు శ్రమించి సభా ప్రాంగణ శుభ్రత, నిర్వహణ, అలంకరణ, తాగునీటి సదుపాయాలు, పార్కింగ్ ప్రదేశాల శుభ్రత, హెల్ప్ డెస్క్‌లు, మజ్జిగ, మొబైల్ టాయిలెట్లు, సైన్ బోర్డులు వంటి ప్రతి అంశంలోనూ అధికారులు, సిబ్బంది మరియు ఇతర శాఖల అధికారులను సమన్వయం చేసుకుంటూ సమయపాలనతో, అత్యుత్తమ పనితీరును కనబరిచారు. ఈ సమిష్టి కృషి సభ విజయవంతం కావడంలో కీలక పాత్ర పోషించింది. కేవలం కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బందే కాకుండా, రాష్ట్రంలోని వివిధ పట్టణాల నుండి సహాయంగా వచ్చిన మున్సిపల్ అధికారులు, సిబ్బంది కూడా తమ వంతు కృషిని అందించి, సభ విజయోత్సవంలో భాగమయ్యారు. అందరి అంకితభావం, సమన్వయం వల్ల ప్రధానమంత్రి సభ ఎటువంటి అంతరాయం లేకుండా ఘనవిజయం సాధించింది. మీ అందరి శ్రమ, క్రమశిక్షణ, జట్టు భావన, సమయపాలన వలన ఈ భారీ ఈవెంట్‌ను అత్యుత్తమంగా నిర్వహించగలిగాము. దీనికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

## జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన చెర్లోపల్లి పి చిరంజీవి



**గుత్తి అక్టోబర్ 16 (రిపబ్లిక్ న్యూస్)**
అనంతపురం జిల్లా గుత్తి మండలం నియోజకవర్గ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన చెర్లోపల్లి చిరంజీవి మాట్లాడుతూ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆరోగ్య ఆయురారోగ్యాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరికొనుచు ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నా చెర్లోపల్లి పి చిరంజీవి



# మంత్రి నారా లోకేష్ సెల్ఫీలో ఎమ్మెల్యే

**ఎమ్మిగనూరు, అక్టోబర్, 16,(రిపబ్లిక్ న్యూస్):**
ఎన్డీయే ప్రభుత్వం ఆధ్వర్యంలో కర్నూలు జిల్లాలో జరిగిన సూపర్ జీఎస్టీ– సూపర్ సేవింగ్స్ భారీ బహిరంగ సభలో ఎమ్మిగనూరు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ , ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరియు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సభా వేదిక వద్ద రాష్ట్ర మంత్రి, యువనేత నారా లోకేష్ ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి గారితో పాటు పలువురు ఎమ్మెల్యేలు, టీడీపీ నాయకులతో సెల్ఫీ తీసుకున్నారు.

# గుండెపోటుతో విద్యార్థి కాలేజీలో మృతి



**ఎమ్మిగనూరు, అక్టోబర్, 16,(రిపబ్లిక్ న్యూస్):**ఎమ్మిగనూరు మండల పరిధిలోని ఎర్రకోట సెయింట్ జాన్స్ ఇంజినీరింగ్ కాలేజీ ఆవరణలో విషాద ఘటన జరిగింది. అబ్దుల్ రహమాన్ అనే బీటెక్ ఫైనల్ ఇయర్ విద్యార్థి ఒక్కసారిగా గుండెపోటుతో కుప్పకూలిపోయాడు. స్థానికులు గుర్తించి ఆసుపత్రికి తరలించారు. అప్పటికే అతను మృతిచెందినట్లు డాక్టర్లు తెలిపారు.

# కాలు జారీ పడి ప్రాజెక్టు లో చెన్నారెడ్డి మృతి



**ఎమ్మిగనూరు, అక్టోబర్, 16,(రిపబ్లిక్ న్యూస్):**
గోనెగండ్ల మండల పరిధిలోని గాజులదిన్నె ప్రాజెక్ట్ సందర్శన కోసం వచ్చిన ఇద్దరు విద్యార్థులు నీటి ప్రవాహంలో కొట్టుకుపోయిన విషయం తెలిసిందే. వెంటనే గజ ఈతగాళ్ల రంగంలోకి దిగారు. ఇంజినీరింగ్ చదువుతున్న చిన్నారెడ్డి మృతదేహం లభ్యమైంది. ఒక్కగానొక్క కుమారుడు చనిపోవడంతో అతని తండ్రి మునీశ్వర్ రెడ్డి బోరున విలపించారు. మరో విద్యార్థి ఉదయ్ కుమార్ కోసం గాలిస్తున్నారు.

# జోగి దుర్గప్ప కుటుంబానికి అండగా ఉంటాం

**-వైసిపీ నాయకులు**



**ఎమ్మిగనూరు,అక్టోబర్, 16,(రిపబ్లిక్ న్యూస్):** పట్టణంలోని 1వ వార్డుకు చెందిన జోగి దుర్గప్ప (45) అనారోగ్యంతో కన్నుమూశారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మిగనూరు నియోజకవర్గ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, మాజీ పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి బుట్టా రేణుక ఆదేశాల మేరకు, 1వ వార్డు కౌన్సిలర్ %ఁ% పట్టణ అధ్యక్షులు కామర్తి నాగేశప్ప , మునిసిపల్ వైస్ చైర్మన్ %ఁ% డి.నజీర్ అహ్మద్ నియోజకవర్గ సోషల్ మీడియా అధ్యక్షులు నాయక్ ఎండి షరీఫ్ , వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా చేనేత అధ్యక్షులు యంకె శివ ప్రసాద్ వారి నివాసానికి వెళ్లి పార్తివదేహానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో వార్డు నాయకులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గుంతకల్లు శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం జన్మదిన సందర్భంగా

# గుత్తి ప్రభుత్వ ఆసుపత్రిలో పేషెంట్స్ కు పండ్లు, బ్రెడ్ పంపిణీ

**తురకపల్లె టిడిపి నాయకులు కార్యకర్తలు**





**గుత్తి అక్టోబర్ 16 (రిపబ్లిక్ న్యూస్)**
అనంతపురం జిల్లా గుత్తి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి యందు గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యులు . గుమ్మనూరు జయరాం జన్మదిన సందర్భంగావిజయ్ భరత్ రెడ్డి ఆధ్వర్యంలో గుత్తి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు మరియు బ్రెడ్ పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగినదిగుంతకల్లు నియోజకవర్గ ప్రజల హృదయాల్లో స్థిర స్థాయిగా స్థానం సంపాదించిప్రజల కోసం అహర్నిశలు కృషి చేస్తూ, అభివృద్ధి పథంలో గుంతకల్లును ముందుకు నడిపిస్తున్న మీకు మరింత ఆరోగ్యం, ఆయురారోగ్యం కలగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.మీ ప్రజా సేవా ఇంకా ఎన్నో దశాబ్దాలు కొనసాగాలని ఆకాంక్షిస్తున్నాను.ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో ఘనంగా జరుపుకోవాలని దేవుని ప్రార్థిస్తున్నానుఈ కార్యక్రమంలో గుత్తి ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు డాక్టర్. ఎల్లప్ప మరియు గుమ్మనూరు జయరాం మరియు గుమ్మనూరు ఈశ్వర్ అభిమానులు, తురకపల్లి గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని సేవా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు బి. నాగిరెడ్డి, నారాయణ, హనుమంత్ రెడ్డి, అనిమేటర్ మహేష్ కుమార్, స్టోర్ డీలర్ జయపాల్ రెడ్డి, బోయ శంకర్ ( బూత్ కన్వీనర్), నాగేశ్వర్ రెడ్డి, స్టోర్ డీలర్ లక్ష్మి నారాయణ ( స్టోర్ డీలర్ ), నరేష్ కుమార్, వెంకటేష్, నల్లప్ప, రాజు, శంకర్, లచ్చనుపల్లి మాజీ సర్పంచ్ తిరుపాల్. పాల్గొన్నారు

## రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ టోర్నమెంట్ పోటీలు ఎంపిక



బ్యాడ్మింటన్ బాలుర జట్టు



బ్యాడ్మింటన్ బాలికల జట్టు

**అనంతపురం క్రీడలు, అక్టోబర్ 16, (రిపబ్లిక్ న్యూస్):**జిల్లా పాఠశాల క్రీడల సమాఖ్య ఆధ్వర్యంలో గురువారం రాష్ట్రస్థాయి అండర్ 19 బ్యాడ్మింటన్ టోర్నమెంట్ పోటీలు నిర్వహించారు. రాష్ట్రస్థాయిలో జరగనున్న పాఠశాల క్రీడల్లో పాల్గొనే జిల్లా బాలబాలికల జట్లును ఎంపిక చేశారు. నగరంలోని ఇండోర్ స్టేడియంలో పోటీలు నిర్వహించి ప్రతిభను ప్రామాణికంగా తీసుకొని బాల బాలికల జట్లను వేర్వేరుగా ఎంపిక చేశారు. పోటీలను ఉమ్మడి జిల్లా పాఠశాల క్రీడల సమాఖ్య కార్యదర్శులు లక్ష్మీనారాయణ, శ్రీనివాసులు, శకుంతల దేవి, పీడీలు: ఎ. వేణుగోపాల్, సంపత్, మారుతి ప్రసాద్, లీలారాణి, కోచ్ లు: నరేష్, మధు హాజరై జట్లను ఎంపిక చేశారు.

**ఎంపికైన జట్ల వివరాలు ... బ్యాడ్మింటన్ బాలికల జట్టు :** ఏ అన్విత, ఎస్ .హిమబిందు,టి.సన్నిధి వి.విజయలక్ష్మి , పి .దీక్షిత, స్టాండ్ బైస్ గా : కాంక్ష రెడ్డి, మహిత

**ఎంపికైన జట్ల వివరాలు ... బ్యాడ్మింటన్ బాలుర జట్టు :**
బి.యువరాజు, జతిన్ సాయిరెడ్డి, ఏ .అఖిల్ ,ఎం.రిత్విక్ సాయి, కె.కార్తీక్ కుమార్ రెడ్డి, స్టాండ్ బైస్ గా :యువరాజ్, సిద్ధార్థ చారి. విశాఖపట్నంలో జరగనున్న రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ అండర్ 19 పోటీలకు తేదీలు ఇంకా ఖరారు కాలేదు.

# ప్రపంచ అనస్తీసియా దినోత్సవ వేడుకలు

## అనస్తీసియా విభాగాధిపతి డాక్టర్ నవీన్ కుమార్







**అనంతపురం ఎడ్యుకేషన్, అక్టోబర్ 16, (రిపబ్లిక్ న్యూస్):**
ఆధునిక వైద్యంలో అనస్తీసియా ఒక కీలకమైన అంశం. అయితే శస్త్రచికిత్స విధానాలను నొప్పి లేకుండా, రోగికి ఇబ్బంది కలగకుండా, సురక్షితంగా వీలు కల్పిస్తుంది. అనస్తీసియా పద్ధతుల్లో పురోగతిని సాధించేందుకు శస్త్రచికిత్స విభాగాల్లో ఒక మైలురాయి. నేడు ప్రపంచ అనస్తీసియా దినోత్సవం సందర్భంగా గురువారం అనస్తీసియా విభాగాధిపతి డాక్టర్ నవీన్ కుమార్ ఆధ్వర్యంలో వైద్య కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య డాక్టర్ ఎం.విజయశ్రీ, ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ ఆచార్య డాక్టర్ కే.ఎల్.సుబ్రహ్మణ్యం జండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా

ప్రిన్సిపల్ ఎం.విజయశ్రీ మాట్లాడుతూ ఆధునిక శస్త్ర చికిత్సలలో అనస్థీషియా నొప్పిని నివారించడంలో ఎంతో కీలక పాత్ర వహిస్తుందని, అనస్థీషియా వైద్యుల సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. సూపరింటెండెంట్, అనస్తీసియా విభాగానికి చెందిన ఆచార్య డాక్టర్ కే.ఎల్ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ "అక్టోబర్ 16,1846"వ సంవత్సరమున "బోస్టన్ లోని మసాచు సెట్స్" ఆసుపత్రిలో ఈథర్ అనే రసాయన పదార్థాన్ని శస్త్ర చికిత్స సమయంలో నొప్పిని నివారించడానికి ఉపయోగించవచ్చని మొట్టమొదటిసారిగా కనుగొన్నారని వివరించారు. అనస్తీసియా విభాగాధిపతి డాక్టర్ నవీన్ కుమార్ మాట్లాడుతూ అత్యాధునిక శస్త్ర చికిత్సలు కూడా ఎటువంటి మరణాలు సంభవించకుండా విజయవంతంగా చేయవచ్చని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అనస్తీసియా విభాగానికి చెందిన అసోసియేట్ ప్రొఫెసర్లు డాక్టర్ టి. మధుసూదన్, డాక్టర్ జి.శ్రీహరి బాబు, అసిస్టెంట్ ప్రొఫెసర్స్ డాక్టర్ పద్మా బాయ్, గంగాధర్ రెడ్డి,ఎదుభూషణ్, వేమన నాయక్, సోమశేఖర్, హరికృష్ణ, జ్యోత్స్న, ఆదిలక్ష్మి, తులసి, శేలియా దేని, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ లలిత భవాని, డాక్టర్ సుమన గోపీచంద్ పాల్గొన్నారు. ర్యాలీలో అనస్థీషియా పీజీలు, వైద్య విద్యార్థులు, గవర్నమెంట్ నర్సింగ్ విద్యార్థులు, టెక్నీషియన్లు తదితరులు పాల్గొన్నారు. ర్యాలీని వైద్య కళాశాల నుంచి జిల్లా పరిషత్ కార్యాలయం ముందున్న అంబేద్కర్ విగ్రహం కూడలి వరకు నిర్వహించారు.

గుంతకల్ శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం జన్మదిన సందర్భంగా

# అనాధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం







**గుత్తి అక్టోబర్ 16 (రిపబ్లిక్ న్యూస్)**
అనంతపురం జిల్లా గుత్తి పట్టణంలోని గుంతకల్ నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం జన్మదిన సందర్భంగా బోర్వెల్ నాగరాజు మరియు మోడల్ స్కూల్ కమిటీ చైర్మన్ పవన్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో కొత్తూరు నందు అనాధ ఆశ్రమంలో అనాధ పిల్లల నడుమ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ముందుగా టిడిపి నాయకులు పిల్లలు కేక్ కటింగ్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు జయరాం అన్న అంటూ ఒకరి నొకరు కేక్ తినిపించుకుంటూ సంబరాలు జరుపుకున్నారు. అనంతరం వారికి అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రతాప్, ఆస్పత్రి కమిటీ సభ్యులు చికెన్ శీను, బోర్వెల్ నాగరాజ్, మోడల్ స్కూల్ కమిటీ చైర్మన్ పవన్ కుమార్ యాదవ్, మాజీ కౌన్సిలర్ వేణు, మాజీ కౌన్సిలర్ సుంకన్న, మైనుద్దీన్, జంగాల సుంకన్న, ఎస్ఎం భాష, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఈ కోర్టు ద్వారా డాక్టర్లకు ఎంతో ఉపయోగం

## డాక్టర్ చంద్రశేఖర్ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్






**కర్నూలు ప్రతినిధి ( రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 16 )**
రెండు తెలుగు రాష్ట్రాల్లో మొట్టమొదటి ఈ. కోర్టు ను ప్రారంభించిన డా. ఎన్.టీ.ఆర్ హెల్త్ యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ డా . చంద్రశేఖర్. ఈ కోర్టు ద్వారా వైదులకి ఎంతో ఉపయోగకరం అని దీని ద్వారా వైద్యులకు ఎంతో సమయం అదా అవుతుందని పని చేసే ప్రదేశం నుండే రాష్ట్రం లోని ఏ కోర్టు కు అయిన ఇక్కడి నుండే ఈ కోర్టు ద్వారా మెడికల్ ఎవిడెన్స్ అందించే చక్కటి అవకాశం దీని ద్వారా లభించంది అని డాక్టర్ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ డా.పి.చంద్రశేఖర్ తెలిపారు. గురువారం కర్నూలు మెడికల్ యందు రెండు తెలుగు రాష్ట్రాల్లో మొట్ట మొదటి ఈ కోర్టును హెల్త్ యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా అయినా మాట్లాడుతూ ఈ వ్యవస్థ ద్వారా కర్నూలు మెడికల్ కాలేజీ మరియు గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ లో పని చేస్తున్న వైద్యులు మరియు సిబ్బంది ప్రభుత్వ సంబంధిత కోర్టు కేసులలో వారి సాక్షాన్ని ఇక్కడి నుండే రాష్ట్రంలో ఏ కోర్టుకైనా ఇవ్వవచ్చునని దీని ద్వారా సమయం మరియు డబ్బు ఆదా అవుతాయి. మరియు అందరికీ చాలా వెసులుబాటు కలుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ.డి.యం.ఇ %ఢ% మెడికల్ కాలేజి ప్రిన్సిపాల్ డా. చిట్టి నర్సమ్మ , వైస్ ప్రిన్సిపల్స్ డా. రేణుక మరియు డా. సాయి సుధీర్ ఫోరెన్సిక్ ప్రొఫెసర్ డా. బ్రహ్మాజీ గారు, డా. సుధకుమారి వైద్యులు డా. నాగార్జున, డా. కోటేశ్వర రావ, డా. హరీష్ కుమార్, డా. సురేఖ, డా. సాహిల్, పిజీ విద్యార్థులు మరియు ఆఫీసు సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# దేశంలోనే'మెగా ఏఐ' హబ్

## -ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్



**అనంతపురం రామ్ నగర్, అక్టోబర్ 16,(రిపబ్లిక్ న్యూస్):** డబుల్ ఇంజన్ సర్కార్ తో రాష్ట్రంలో జెట్ స్పీడ్ తో అభివృద్ధి జరుగుతోందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. కర్నూలు జిల్లాలో జరిగిన సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ బహిరంగ సభలో ఆయన పాల్గొన్నారు. ఇప్పటికే నాలుగు రోజులుగా ప్రధాని సభ ఏర్పాట్లలో ఆయన పాల్గొన్నారు. ప్రధాని మోదీ రాయలసీమ ప్రాంతానికి రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. రాయలసీమలోని పుణ్యక్షేత్రాల గురించే కాకుండా ప్రజల గురించి ఆయన ప్రత్యేకంగా ప్రస్తావించారన్నారు. భారత దేశానికి ప్రధాన మంత్రి మోదీ, ఏపీకి ముఖ్యమంత్రి చంద్రబాబు ఒక వరం లాంటివారన్నారు. వారు ప్రతి నిత్యం అభివృద్ధి కోసం పరితపిస్తున్న నాయకులన్నారు. అలాంటి ఇద్దరు గొప్ప నాయకులతో కలిసి ఏర్పడిన ఎన్డీఏ ప్రభుత్వంలో భాగస్వామ్యం కావడం ఆనందంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబుతో పాటు మంత్రి నారా లోకేష్ కృషితో గూగూల్ ఏఐ డేటా సెంటర్ ను విశాఖకు తీసుకొస్తున్నారన్నారు. ఈ సంస్థ రాకతో ఏపీకి ప్రపంచ పటంలో ఒక ప్రత్యేకమైన గుర్తింపు ఉంటుందన్నారు. రానున్న రోజుల్లో ప్రధాన మంత్రి సహకారంతో రాష్ట్రంలో మరిన్ని అద్భుతమైన ప్రాజెక్టులు వస్తాయని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆశాభావం వ్యక్తం చేశారు.

# అధ్వాన దారుల్లో..

# ఎన్నాళ్ళీ అవస్థలు





**అనంతపురం కూడేరు, అక్టోబర్ 16, (రిపబ్లిక్ న్యూస్):**
కూడేరు వయా ఆత్మకూరు రహదారి నరకప్రాయంగా మారింది. అద్వాన్న స్థితిలోకి మారడంతో వాహన చోదకులు తమ ప్రాణాలను గుప్పెట్లో పెట్టుకుని ప్రయాణం చేయాల్సి వస్తోంది.కూడేరు వయా ఆత్మకూరు మధ్య దాదాపు 12 కిలోమీటర్ల రహదారి ఇలా గుంతలమయమవడంతో కంకరతేలీ అతలాకుతలంగా మారింది. వర్షపు నీరు నిలవడంతో ఆ రహదారి గుండా ప్రయాణం చేయాలంటేనే వాహన చోదకులు భయభ్రాంతులకు గురవుతున్నారు.
నిత్యం వందలాది వాహనాలు తిరిగే ఈ రోడ్డులో గుంతలు ఉండడంతో చాలాకాలంగా ఇబ్బందులకు గురవుతున్నారు.
కూడేరు సమీపంలో రోడ్డు మధ్యలో మూడు అడుగుల లోతులో గుంతలు ఏర్పడ్డాయి. వర్షపు నీరు నిలవడంతో వాహనదారులు సరిగా గుర్తించలేక ప్రమాదాలకు గురవుతున్నామని సమీప గ్రామస్తులు తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కుడేరు నుండి కడదరగుంట క్రాస్ మీదుగా జైపురం వరకు రోడ్డు నిర్మించారు. అయితే కడదరగుంట క్రాస్ నుండి ఆత్మకూరు వరకు దాదాపు 12 కిలోమీటర్ల రోడ్డు మరమ్మతులకు నోచుకోలేదు. 2004-2009మధ్య తారు రోడ్డు వేశారు. మరలా అప్పటినుంచి ఇప్పటివరకు దాదాపు 18 సంవత్సరాలుగా ఆ రోడ్డు మరమ్మతులకు నోచుకోలేదు. ఆత్మకూరు నుండి పడమటి యాలేరు, నారాయణపురం, కడదరగుంట మరమ్మతుకు నోచుకోలేదు. గుంట క్రాస్ వరకు రోడ్డంతా గుంతలు ఏర్పడి కంకరతేలి ఉండడంతో ద్విచక్ర వాహన చోదుకులు ప్రమాదాలకు ఎందరో గురయ్యారు. ప్రమాదాలకు గురై కాళ్లు చేతులు విరగొట్టుకున్న వాళ్లు కోకొల్లలు. ఇటీవల రహదారిలో అధిక లోడుతో వెళు తున్న ఇసుక, గడ్డి, ట్రాక్టర్లు బోల్తాపడిన సంఘటనలు కూడా ఉన్నాయి. ఈ రోడ్డు మరమ్మత్తులు గాని చేయకపోతే భవిష్యత్తు తరాల వారు చాలా ఇబ్బందులు పడాల్సి వస్తుంది. కూటమి ప్రభుత్వం ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో ఈ రహదారి పునర్నిర్మాణానికి కృషి చేయవలసిందిగా స్థానిక ప్రజలు కోరుచున్నారు.

## రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికైన విద్యార్థులు



**అనంతపురం క్రీడలు, అక్టోపది 16, (రిపబ్లిక్ న్యూస్):**ట్రెల్లిస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపల్ భార్గవి తెలిపారు. అండర్ 19 బ్యాడ్మింటన్ విభాగంలో ఏ.అన్విత,జతిన్ అశోక్ నగర్ బ్రాంచ్ నుండి ఇద్దరు విద్యార్థులు ఎంపికయ్యారు. స్కూల్ గేమ్స్ సెలక్షన్స్ లో భాగంగా ఉమ్మడి అనంతపురం జిల్లా క్రీడాకారులు ఏ.అన్విత పదవ తరగతి, జతిన్ తొమ్మిదవ తరగతి విద్యార్థులు గురువారం ఇండోర్ స్టేడియం నందు బ్యాడ్మింటన్ అండర్ 19 విభాగంలో రాష్ట్రస్థాయి బ్యాట్మింటన్ పోటీలకు ఎంపిక కావడం పట్ల పాఠశాల కరస్పాండెంట్ శ్రీకాంత్ , అనిల్ , పాఠశాల ప్రిన్సిపల్ భార్గవి, వ్యాయామ ఉపాధ్యాయులు మారుతి, నల్లప్ప, మురళి తదితరులు విద్యార్థులను అభినందించారు. ఎంపికైన విద్యార్థుల రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ పోటీలు విశాఖపట్నంలో జరుగుతాయని తెలియజేశారు తేదీలు ఇంకా ఖరారు కాలేదు. ఉమ్మడి జిల్లా నుంచి ఎంపికైన విద్యార్థులు విశాఖపట్నంలో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీలకు ప్రాతినిథ్యం వహిస్తారని కార్యదర్శులు లక్ష్మీనారాయణ, శకుంతల దేవి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా రిపబ్లిక్ ప్రతి అక్షరం ప్రజల కోసం RNI No./2023/87888



# నందిగామలో పార్టీ నాయకుని కుమారుడి మృతిపై డాక్టర్ మొండితోక జగన్మోహనరావు సంతాపం



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ అక్టోబర్16 (రిపబ్లిక్ న్యూస్)** నందిగామ పట్టణంలోని డి వి ఆర్ కాలనీలో పార్టీ నాయకుడు చప్పిడి రామారావు కుమారుడు చప్పిడి తిరుపతిరావు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ నిన్న కన్నుమూశారు. ఈ విషాద ఘటనపై మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహనరావు స్పందించారు. ఆయన పార్టీ నాయకులతో కలిసి తిరుపతి రావు నివాసానికి వెళ్లి, భౌతిక కాయానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారిని ఓదార్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ఇలాంటి యువ నాయకులను కోల్పోవడం పార్టీకి తీరని లోటు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటున్నాం" అని తెలిపారు.

# నందిగామలో జీఎస్టీ 2.0 పై అవగాహన ర్యాలీ





**ఎన్టీఆర్ జిల్లా నందిగామ, అక్టోబర్ 16: (రిపబ్లిక్ న్యూస్)** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టా త్మకంగా చేపట్టిన సూపర్ జీఎస్టీ-% సూపర్ సేవింగ్స్ కార్యక్రమం అంతర్గతంగా జీఎస్టీ 2.0 సంస్కరణలు పట్ల అవగాహన పెంపొందించేందుకు నందిగామ పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ విప్, స్థానిక శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య ఆదేశాల మేరకు పట్టణంలోని ఎంజీ ప్యాలెస్ నుండి ప్రారంభమైన ఈ అవగాహన ర్యాలీ, అనంతరం పల్లగిరి కొండ వరకు కొనసాగింది. జీఎస్టీ 2.0 ద్వారా రాష్ట్ర పర్యాటక, ఆతిథ్య రంగాలలో అభివృద్ధి సాధించ గల మార్గాలపై ఈ ర్యాలీలో ప్రాధాన్యతనిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ బాలకృష్ణ, మునిసిపల్ కమిషనర్ జి.లోవరాజు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఫణి శ్రీనివాస్, సానిటరీ ఇన్‌స్పెక్టర్ దుర్గాప్రసాద్, రంగారావు, అలాగే ఇంజనీరింగ్ మరియు శానిటేషన్ కార్యదర్శులు, మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ ర్యాలీ ద్వారా ప్రజల్లో జీఎస్టీ 2.0 సంస్కరణలప్రయోజనాలు, అలాగే దాని ప్రభావం పర్యాటక, సేవా రంగాలపై ఎలా ఉంటుం దన్న విషయాలపై అవగాహన పెంచే ప్రయత్నం జరిగింది.

# సామాజిక మాధ్యమాల్లో దుష్ప్రచారం - సీపీకి పోసాని ఫిర్యాదు



**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ అక్టోబర్ 16 (రిపబ్లిక్ న్యూస్)** సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ పోసాని కోటేశ్వరరావు బుధవారం విజయవాడ పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజశేఖరబాబుకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదులో ఆయన పేర్కొన్న విషయాల ప్రకారం, నకిలీ మద్యం కేసులో ప్రధాన నిందితుడైన అద్దేపల్లి జనార్దనరావుతో తాను, ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్, మంత్రి నారా లోకేష్ కలిసి వాట్సాప్ చాటింగ్ చేసినట్లు కొందరు కల్పిత వివరాలు సృష్టించి దుష్ప్రచారం జరుపుతున్నారు. ఈ సమాచారం ది.14.10.2025న వాట్సాప్ గ్రూపుల్లో వైరల్ అయిందని, ఆన్‌లైన్ మరియు టీవీ మీడియాలో కూడా ఈ తప్పుడు ప్రచారం చోటుచేసు కుందని చెప్పారు. ఇంకా, ఆర్ టివిలో ఈ దుష్ప్రచారాన్ని ప్రసారం చేయడమే కాక, సాక్షి దినపత్రిక దినం 16.10.2025న తప్పుడు కథనాన్ని ప్రచురించిం దని ఆరోపించారు. ఈ వార్తల వల్ల తన పరువు, ప్రతిష్టలకు భంగం ఏర్పడిందనిపేర్కొన్నారు.
దీని మీద సమగ్రంగా విచారణ జరిపి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

# అక్టోబర్ 17 నుండి ఖరీఫ్ ధాన్యం సేకరణ ప్రారంభం

**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ అక్టోబర్16 (రిపబ్లిక్ న్యూస్)**
ఈ సంవత్సరం ఖరీఫ్ సీజన్‌లో ఎన్టిఆర్ జిల్లాలో 3,59,733 మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి అయ్యే అవకాశముందని అంచనా. ఇందులో 3,03,154 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వం 159 రైతు సేవా కేంద్రాల (%=ాఖం%) ద్వారా కొనుగోలు చేయనుంది. జిల్లాలోని అన్ని రైతు సేవా కేంద్రాలు అక్టోబర్ 17వ తేదీ శుక్రవారం నుంచి పనిచేయడం ప్రారంభిస్తాయి. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియా, తిరువూరు మండలంలోని మునకుల్ల రైతు సేవా కేంద్రాన్ని అధికారికంగా ప్రారంభించనున్నారు. రైతులు తమ ధాన్యాన్ని ప్రభుత్వ నిర్ణయించిన మద్దతు ధర (%మీ్రా%) కు విక్రయించేం దుకు రిజిస్టర్డ్ రైతు సేవా కేంద్రాలను వినియోగించు కోవాలని, ఎలాంటిమధ్యవర్తులు లేకుండా నేరుగా కేంద్రాలకు ధాన్యం తీసుకురావాలని జిల్లా పౌర సరఫరాల శాఖ మేనేజర్ టీవీ సతీష్ విజ్ఞప్తి చేశారు.

# వధూవరులను ఆశీర్వదించిన జనసేన జిల్లా అధ్యక్షుడు సామినేని ఉదయభాను



**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట అక్టోబర్16 (రిపబ్లిక్ న్యూస్)** విజయవాడ %NAC% కళ్యాణ మండపంలో డీఎస్పీ రాజీవ్ కుమారుని వివాహ వేడుక వైభవంగా జరిగింది. ఈ శుభసందర్భంగా ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను ఈ వేడుకలో పాల్గొన్నారు. నూతన వధూవరులను శుభాకాంక్షలతో అభినందించిన ఆయన, వారి దాంపత్య జీవితం సుఖసంతృప్తులతో నిండి ఉండాలని ఆశీర్వదించారు. వివాహానికి హాజరైన అతిథుల తో ఆయన క్షణం గడిపారు మరియు జనసేన పార్టీకి ఉన్న ప్రజాభిమానం గురించి చర్చించారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు, బంధువులు, స్నేహితులు హాజరై, వధూవరు లకు తమ శుభాకాంక్షలు తెలియజేశారు.

# గ్రేట్ అమరావతి షాపింగ్ ఫెస్టివల్‌లో లక్కీ డ్రా విజేతలకు బహుమతులు పంపిణీ



**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ అక్టోబర్16 (రిపబ్లిక్ న్యూస్)** విజయవాడలోని పున్నమి ఘాట్‌లో జరుగుతున్న గ్రేట్ అమరావతి షాపింగ్ ఫెస్టివల్ గురువారం రాత్రి సందడిగా జరిగింది. ఫెస్టివల్‌లో భాగంగా నిర్వహించిన లిలక్కీ డీప్ (లక్కీ డ్రా)లిలో గెలిచిన విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ డా.జి.లక్ష్మీశ, జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియ, జీఎస్టీ జాయింట్ కమిషనర్ ఎస్. ప్రశాంత్ కుమార్ పాల్గొన్నారు. వారు విజేతలను స్వయంగా అభినందించి బహుమతులు అందజేశారు. పరిసర ప్రాంతాల ప్రజలు పెద్ద సంఖ్యలో ఈ ఫెస్టివల్‌కు హాజరై సందడి చేశారు. షాపింగ్‌తో పాటు సాంస్కృతిక కార్యక్రమా లు, ఆకర్షణీయ ఆఫర్లు ప్రజలను ఆకట్టుకున్నాయి. పండుగ వాతావరణంలో నిర్వహించిన ఈ కార్యక్రమం విజయవంతమైంది.

# జీఎస్టీ 2.0తో ఆర్థిక ప్రగతికి ఊపిరి: కలెక్టర్ లక్ష్మీశ







**ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ అక్టోబర్ 16 (రిపబ్లిక్ న్యూస్)**
దేశ ఆర్థిక అభివృద్ధికి జీఎస్టీ 2.0 సంస్కరణలు కీలకంగా నిలుస్తాయని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశపేర్కొన్నారు. గురువారం రవాణా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన "సూపర్ జీఎస్టీ %-% సూపర్ సేవింగ్స్" అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.
ఈ సందర్భంగా ఆటోలు, సరుకుల రవాణాకు వినియోగించే చిన్న వాహనాల ర్యాలీకి కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియా, జీఎస్టీ జాయింట్ కమిషనర్ ఎస్. ప్రశాంత్ కుమార్, జాయింట్ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ ఎ. మోహన్ తదితరులు పాల్గొన్నారు.

**జీఎస్టీ తగ్గింపు - ప్రజలకు మేలు**
కలెక్టర్ మాట్లాడుతూ, కొత్త జీఎస్టీ సంస్కరణలతో దేశవ్యాప్తంగా 99% వాణిజ్య వస్తువులు, సేవలు 0%, 5%, లేదా 18% పన్ను శ్రేణుల్లోకి వచ్చాయని తెలిపారు. గతంలో 28% జీఎస్టీ ఉన్న ప్రయాణి కుల వాహనాలు, సరుకుల రవాణా వాహనాలకు ఇప్పుడు 18% మాత్రమే ఉండటం వల్ల ప్రజలకు భారీ లాభం కలుగుతుందని వివరించారు.

**ఉదాహరణగా:**
రాష్ట్రానికి రూ. 8,000 కోట్ల ఆదా
ఎన్టీఆర్ జిల్లాలో ప్రజలకు రూ. 300 కోట్ల ఆదా
ప్రతి కుటుంబానికి నెలకు రూ. 6,000 నుంచి రూ. 12,000 ఆదాఇవి సర్క్యులర్ ఎకానమీని మెరుగుపరచడంతో పాటు కుటుంబ ఆర్థిక స్థితిని బలోపేతం చేస్తాయని కలెక్టర్ అన్నారు.
అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా
జీఎస్టీ 2.0 సంస్కరణలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ప్రచార కార్యక్రమాలు చేపడుతున్నామని కలెక్టర్ చెప్పారు.
ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు: ఆర్టీవోలు ఆర్. ప్రవీన్, కె.వెంకటేశ్వరరావు, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు వై. నాగేశ్వరరావు, వి.పద్మాకర్, అలీ, అసిస్టెంట్ ఇన్స్పెక్టర్ జి. ప్రియదర్శిని, లారీ ఓనర్స్ అసోసియేషన్, టాక్సీ ఓనర్స్ అసోసియేషన్, ఎన్ఏఎంటీఏ, టీఎన్టీయూసీ ప్రతినిధులు, జీఎస్టీ అసిస్టెంట్ కమిషనర్ బాబూ నాయక్ తదితరులు.

# బాలికల బంగారు భవితకు బాసటగా నిలుద్దాం

**- వివక్ష లేని వాతావరణంలో విద్య, సమాన అవకాశాల కల్పనకు కృషిచేద్దాం - జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ**





**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ అక్టోబర్ 16 (రిపబ్లిక్ న్యూస్)**
ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీశ మాట్లాడుతూ %-% బాలికల కు సమాన అవకాశాలు, నాణ్య మైన విద్య, మరియు ఆరోగ్య సేవలు అందించడం ద్వారావారి సంపూర్ణ అభివృద్ధికి దోహదపడ దాం అన్నారు. అంతర్జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా గురువారం నిర్వహించిన కార్య క్రమంలో విద్యార్థులకు నిర్వహిం చిన వ్యాసరచన, వకృత్వం, పెయింటింగ్ పోటీల్లో విజేతలైన బాలికలకు బహుమ తులు, పతకాలు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ %-% "ప్రతి బాలిక సమానత్వంతో పెరిగి, తగిన అవకాశాలు లభిస్తే ఆమె తన జీవితాన్ని శ్రేష్ఠంగా తీర్చిదిద్ద గలదు. బాల్యవివాహాలు, వివక్ష, హింస లాంటి సామాజిక చెడు లను నివారించేందుకు మనం దరం కృషి చేయాలి. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము లాంటి గొప్ప వ్యక్తులను స్ఫూర్తిగా తీసుకోవాలి" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా.ఎం.సుహా సిని, జిల్లా శిశు సంక్షేమ అధికారిణి షేక్ రుక్సానా సుల్తానా బేగం, డీఈవో యూవీ సుబ్బా రావు, సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ రజనీ కుమారి, డా.జె.ఇందు మతి, డా.మాధవి, గైడ్ టీచర్స్, విద్యార్థులు, తల్లిదండ్రులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# గ్లోబల్ హ్యాండ్ వాషింగ్ డే - 2025 జిల్లా స్థాయి కార్యక్రమం విజయవాడలో ఘనంగా నిర్వహణ

**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ, అక్టోబర్ 15: (రిపబ్లిక్ న్యూస్)**
విజయవాహిని చారిటబుల్ ఫౌండేషన్ (%ఎజఖీ%) మరియు యునిసెఫ్ సంయుక్తంగా గ్లోబల్ హ్యాండ్ వాషింగ్ డే - 2025 ని పురస్కరించుకొని విజయవాడ పున్నమి ఘాట్‌లో జిల్లా స్థాయి కార్యక్రమాన్ని బుధవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ జి. లక్ష్మీశ్, జాయింట్ కలెక్టర్ ఇలక్యా జెసి ఐఏఎస్, ఆదాయపు పన్ను కమిషనర్ ప్రకాష్ ఐఏఎస్ మరియు పిడి ఐసిడిఎస్ ఎస్.కె.రుక్సానా సుల్తానా బేగం హాజరయ్యారు. ముందుగా ముఖ్య అతిథులను సత్కరించి, స్కూల్ విద్యార్థిను లు సాంస్కృతిక పాటలతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. %ఎజఖీ% తరపున లీడ్ వాష్ అయిన మనోజ్ కుమార్ హ్యాండ్ వాషింగ్ ప్రాముఖ్యతను వివరిస్తూ, అది రోజువారీ జీవనశైలిలో అనుసరించాల్సిన ఆరోగ్యం అని తెలియజేశారు. గణాంకాలు మరియు వ్యాధుల నివారణలో చేతులు కడుక్కో వడం ఎంత కీలకమో వివరించారు. తదుపరి,



జాయింట్ కలెక్టర్ ఇలక్యా మరియు ఆదాయపు పన్ను కమిషనర్ ప్రశాంత్ ఐఏఎస్ మాట్లాడారు. శుభ్రత పెంపొందిం చడంలో చేతులు కడుక్కోవడం కీలకమని, ఇది భవిష్యత్ తరాలకు ఆరోగ్యాన్ని అందించే ఒక శ్రేష్ఠ సాధనమని వారు వ్యాఖ్యానించారు. కార్యక్రమంలో ప్రసంగించిన జిల్లా కలెక్టర్ జి. లక్ష్మీశ, గ్లోబల్ హ్యాండ్ వాషింగ్ డే ప్రాముఖ్యతను మరియు ఈ ఏడాది నినాదాన్ని వివరించారు. విద్యార్థులు రూపొందించిన నినాదాలు, డ్రాయింగ్‌లను ఆయన ప్రశంసించారు. సమాజ పరిశుభ్రత కోసం విద్యార్థుల సృజనాత్మకతను ఆయన అభినందించారు. ఆయన మాట్లాడుతూ, "అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు మరియు ఎఎన్ఎంలు పిల్లలలో పరిశుభ్రత అలవాట్లను అలవరచడంలో కీలకపాత్ర పోషిస్తున్నారు. ఈ చర్యలు ఆరోగ్యకరమైన, వ్యాధి రహిత సమాజాన్ని నిర్మించడంలో పునాది వంటివి," అని అన్నారు.
ఈ సందర్భంగా నిర్వహించిన డ్రాయింగ్ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. అలాగే గ్లోబల్ హ్యాండ్ వాషింగ్ డే-2025 కి సంబంధించి %×జుజ% మెటీరియల్స్, పోస్టర్లు మరియు స్టిక్కర్లను జిల్లా కలెక్టర్, ఇతర అధికారులు ఆవిష్కరించారు.
కార్యక్రమంలో జిల్లా అధికారు లు, %ఎజఖీ% బృందం, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశాలు, విద్యార్థు లు మరియు వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కంచికచర్లలో నూతన హెయిర్ కట్ సెలూన్ ప్రారంభం

**యజమాని గోపీచంద్‌కు శుభాకాంక్షలు తెలిపిన మార్కెట్ కమిటీ చైర్మన్ కోగంటి బాబు**

**ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల అక్టోబర్ 16 (రిపబ్లిక్ న్యూస్)**కంచికచర్ల పట్టణంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వీధిలో నూతనంగా ఏర్పాటు చేసిన హెయిర్ కట్ సెలూన్‌ను ప్రారం భించిన సందర్భంగా యజమాని గోపీచంద్‌కు మార్కెట్ కమిటీ చైర్మన్ కోగంటి బాబు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో కంచికచర్ల పట్టణ తెదేపా అధ్యక్షుడు వేమా కిషోర్, మండల పార్టీ ఉపాధ్యక్షుడు మరియు 17వ వార్డు సభ్యులు గుత్తా ఓంకార్, వేమావెంకట్రావు, రొంపిచర్ల శ్యామ్, బర్రె శంకర్, పుల్లగూర బాబు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం కొత్త వ్యాపారాలకు ప్రోత్సాహం కలిగించేలా సాగిందని హాజరైన ప్రతినిధులు పేర్కొన్నారు.







# కర్నూలులో భారీ బహిరంగ సభలో పాల్గొన్న ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

**- మహిళా ప్రజా ప్రతినిధులతో కలిసి ప్రధాని మోదీ పిలుపుకి ప్రతిస్పందన**





**ఎన్టీఆర్ జిల్లా నందిగామ అక్టోబర్16 (రిపబ్లిక్ న్యూస్)**
గురువారం కర్నూలులో గర్జించిన "సూపర్ %GST -% సూపర్ సేవింగ్స్" భారీ బహిరంగ సభలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపుతో వేలాది మంది ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్ర మంలో ప్రభుత్వ విప్ మరియు ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మహిళా ప్రజా ప్రతినిధులతో కలిసి పాల్గొన్నారు. సభా వేదికపై ప్రజలతో మమేకమవుతూ, కేంద్ర ప్రభుత్వ పథకాలు ు ముఖ్యంగా %GST -% కారణంగా సాధారణ ప్రజలకు కలిగే లాభాలు, సేవల మీద వచ్చిన పారదర్శకత గురించి చర్చ జరిగింది. తంగిరాల సౌమ్య మాట్లాడుతూ: "ప్రధాని మోదీ నేతృత్వంలో దేశం వేగంగా అభివృద్ధి చెందుతోంది. సామాన్యుల జీవితాల్లో మార్పు కోసం తీసుకువచ్చిన ఈ 'సూపర్ సేవింగ్స్' మోడల్ ప్రజలందరికీ ఉపయోగపడుతుంది" అని తెలిపారు.
ఈ సభలో స్థానిక ప్రజాప్రతి నిధులు, నాయకులు, మహిళా సంఘాల ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. మోదీ అభివృద్ధి పరమైన దృష్టిని ప్రజల్లోకి తీసుకెళ్లే ఈ సభ, విజయవంతంగా ముగిసింది.

# నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ కొనుగోళ్లు జరగాలి

**ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఆర్థిక ఆసరాను వెంటనే అందించాలి**

**నిర్మాణాల పురోగతి ని ఆన్లైన్ లో వెంటనే నమోదు చేయాలి**

**పాపన్నపేట్ మండలంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**





**మెదక్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 16( రిపబ్లిక్ న్యూస్**

నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ కొనుగోళ్లు జరగాలని,దశల వారీగా జరిగే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు సంబందించిన బిల్లులు వెంటనే లబ్ధిదారులకు అందేలా క్షేత్ర స్థాయి లో అధికారులు కృషి చేయాలనీ లిజిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు గురువారం పాపన్నపేట మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని,ఇందిరమ్మఇండ్ల నిర్మాణ పురోగతి పనులను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూఆలస్యం లేకుండా ఎప్పటికప్పుడు కొనుగోళ్లు జరగాలని... ఏ కేంద్రం లోను ఎలాంటి సమస్య రాకూడదని అధికారులకి తెలిపారు తేమ శాతాన్ని సరిగ్గా నిర్ధారించాలని...కొనుగోలు కేంద్రాలలో నాణ్యత ప్రమాణాలను పాటించాలన్నారు .

కొనుగోలు కేంద్రలాలో సమస్య లు ఏమైనా ఎదురైతే తమ దృష్టి కి తీసుకవస్తే... తప్పకుండ పరిష్కరిస్తామని అక్కడ ఉన్న రైతులకు కలెక్టర్ తెలిపారు.ఇప్పటి వరకు వచ్చిన ధాన్యం వివరాలను , గన్ని సంచులకు సంబందించిన వివరాలని, రిజిస్టర్ లను, ఆన్లైన్ ప్రక్రియ ను ఈ సందర్బంగా కలెక్టర్ పరిశీలించారు.నాణ్యతగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం జరగాలని జిల్లా కలెక్టర్ అధికార ఆదేశించారు. పొడిచిన పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని పరిశీలించి అధికారులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో ఉన్న వారికి బిల్లులు సకాలంలో అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల కు ఇసుక కరువు

**- ఇందిరమ్మ లబ్ధిదారులకు ఇసుక అందక ఇబ్బందులు**

**- అత్యవసరం అనుకుంటే 4000 నుండి 5000 కు ఒక ట్రిప్**




**బషీరాబాద్ అక్టోబర్ 16( ప్రజా రిపబ్లిక్)**

బషీరాబాద్ మండలంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇసుక దొరక పోవడం తో అనేక ఇబ్బందులు పడుతున్నారు. గత మూడు నెలలుగా విపరీతంగా కురుస్తున్న వర్షాల వల్ల వాగులు వంకలు నిండుగా పారడంతో ఇసుక దొరకగా లబ్ధిదారులు ఇండ్ల పనులు ప్రారంభించకుండా ఇబ్బందులు పడుతున్నారు. ఇటు ఇసుక ట్రాక్టర్ యజమానులకు లబ్ధిదారులు అత్యవసరమని ఇసుక అడిగినచో ట్రిప్పుకు 4000 నుండి 5000 వరకు దోచుకుంటున్నారు. దీంతో నిజమైన లబ్ధిదారులకు ఇసుక అందకపోవడం తో ఇందిరమ్మ పనులు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. ప్రభుత్వం ఉచితంగా ఇసుక అనుమతులు ఇచ్చిన సరైన లబ్ధిదారులకు ఇసుక ట్రాక్టర్ యజమానులు వేయకుండా అక్రమ రవాణా చేస్తున్నారని నవాంధ్గి గ్రామస్తులు ఫిర్యాదులు చేయడం తో ఇచ్చిన అనుమతులు కూడా నిలిచిపోవడంతో లబ్ధిదారులు ఇబ్బందులకు గురి అవుతూ పనులు ప్రారభించలేక పోతున్నారు.

## ఎర్రమట్టి తవ్వకాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యు.రమేష్ కుమార్ డిమాండ్**





**తాండూరు అక్టోబర్ 16 రిపబ్లిక్ న్యూస్** తాండూరు నియోజకవర్గం లో ఉన్న ఖనిజ సంపదను అక్రమంగా దోచుకెళ్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యు రమేష్ కుమార్ డిమాండ్ చేశారు. తాండూరు మండలం అంతారం గ్రామ శివారులో గల దళితుల అసైన్మెంట్ భూమి నందు ఎర్ర మట్టి అక్రమ తవ్వకాల లను పరిశీలించినట్లుగా తెలిపారు. ఈ మేరకు సుమారు రెండు ఎకరాల ప్రభుత్వ అసైన్మెంట్ భూములో విచ్చలవిడిగా ఎర్రమట్టిని తోడేశారు ఈ విషయాన్ని నేరుగా జిల్లా కలెక్టర్ జైన్ కు ఫోన్ ద్వారా అక్రమంగా తోడేస్తున్న ఎర్రమట్టి తవ్వకాలకు పై మాట్లాడి వివరించినట్లుగా తెలిపారు. ప్రభుత్వ అసైన్మెంట్ భూములలో పై సంబంధిత అధికారులు వెంటనే విచారణ చేపట్టి దీనికి సహకరిస్తున్న ప్రభుత్వ అధికారులు రాజకీయ పార్టీ నాయకులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. లేదంటే బిజెపి పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

## నూతన ఓటర్లకు గుర్తింపు కార్డులను తపాల శాఖ ద్వారా అందించాలి

**- రాష్ట్ర ముఖ్య ఎలక్టోరల్ అధికారి సుదర్శన్ రెడ్డి**



**మెదక్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 16( రిపబ్లిక్ న్యూస్)**నూతన ఓటర్లకు గుర్తింపు కార్డులను తపాలా శాఖ ద్వారా అందించే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్య ఎలక్ట్రోరల్ అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. గురువారం హైదరాబాద్ లోని రాష్ట్ర ముఖ్య ఎలక్టోరల్ అధికారి కార్యాలయం నుండి ఇతర అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్రంలోని అన్ని జిల్లాల జిల్లా ఎన్నికల అధికారులు-కలెక్టర్లు, సహాయ ఎన్నికల అధికారులు, తహసిల్దార్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎలక్ట్రోరల్ అధికారి మాట్లాడుతూ నూతనంగా ఓటర్లుగా నమోదైన ప్రతి ఒక్కరికి తపాలా శాఖ ద్వారా ఓటర్ గుర్తింపు కార్డులను పంపిణీ చేయాలని తెలిపారు. ఓటరు జాబితాలో 100 సంవత్సరాల వయసు కలిగిన ఓటర్లను గుర్తించి వారి వయసును తగిన ఆధారాలతో సమర్పించాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులకు గుర్తింపు కార్డులు పంపిణీ చేయాలని, ఫారం 6, 7, 8 దరఖాస్తులను వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ సముదాయంలో గల వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి లిజిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ నగేష్ ఆర్డీ వో లు, మెదక్ రమాదేవి, నర్సాపూర్ మహిపాల్ రెడ్డి, తహసీల్దార్ లు పాల్గొన్నారు

## బీసీ సంఘాల బంద్ కు ముదిరాజ్ సంఘాల సంపూర్ణ మద్దతు.




**అదిలాబాద్ 16 అక్టోబర్ ( ప్రజా రిపబ్లిక్ న్యూస్):** 42 శాతం రిజర్వేషన్ ల అమలు కోసం ,"జస్టిస్ ఫర్ బీసీ " పేరుతో బిసి సంఘాల జేఏసీ నిర్వహిస్తున్న బంద్ కు మన ముదిరాజ్ మహాసభ అఖిలభారత కోలి సమాజ్ తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ సంఘం నాయకులు సంపూర్ణ మద్దతును తెలియజేశారు .ఈ మేరకు గురువారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో అఖిలభారత కోలీ సమాజ్ జాతీయ కార్యవర్గ సభ్యులు డాక్టర్ బొజ్జ నారాయణ ముదిరాజ్ మన ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సలేంద్ర శివయ్య ముదిరాజ్ ,తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు దార్ల శ్రీనివాస్ ముదిరాజ్ తదితరులు మాట్లాడుతూ బీసీ సామాజిక వర్గంలో అత్యధిక జనాభా కలిగిన ముదిరాజులు రిజర్వేషన్ల సౌకర్యం లేక అన్ని విధాలుగా నష్టపోతున్నారని ఈనెల 18న బీసీ సంఘాలు చేపట్టిన బందుకు తమ సంఘాలు సంపూర్ణ మద్దతుని తెలియజేస్తున్నాయని పేర్కొన్నారు. ఈ బందులో ముదిరాజు శ్రేణులు అందరు కూడా పాల్గొని మద్దతు తెలియజేసి బంధును విజయవంతం చేయాలని వారు కోరారు .42 శాతం రిజర్వేషన్ అమలు అయ్యాకే స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ జిల్లా కార్యదర్శి ఈగల పొచ్చన్న , తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి చాగంటి భగవండ్లు ముదిరాజ్ పట్టణ మాజీ కార్యదర్శి ఓరగంటి శ్రీనివాస్ మాజీ కోశాధికారి ఇండ్ల భూమన్న ముదిరాజ్ ముదిరాజ్ సంఘం నాయకులు , జి.గంగన్న ముదిరాజ్, మందుల దాసు ముది రాజ్ మాడవేని మోహన్ ముదిరాజ్, దయ్యాల సంతోష్ ముదిరాజ్,కొండ వెంకటి ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చుకో పుచ్చుకో దంచుకో!!

**ఇందిరమ్మ ఇండ్ల పేరుతో అక్రమ ఇసుక రవాణా**

**నాలుగు ట్రాక్టర్ల ఇసుక కు2 రోజులపాటు పర్మిషన్**

**రోజుకు 5 నుంచి 8 ట్రాక్టర్ల రవాణా**

**ట్రాక్టర్లను అడ్డుకున్న పాత తాండూరు వాసులు**

**లెక్క చేయని అధికార యంత్రాంగం**

**లబ్ధిదారులకు అందని ఇసుక మరి ఎక్కడికి వెళ్తుంది?**

**పర్మిషన్ ఆ పేరు మీద డంపింగ్ మరో దగ్గర..**

**ఎన్ని ఇందిరమ్మ ఇండ్లు కావాలి మరి**



వేరొక చోట డంపింగ్

**వికారాబాద్ జిల్లా, అక్టోబర్ 16,(రిపబ్లిక్ న్యూస్)**

వికారాబాద్ జిల్లా తాండూరు నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇండ్ల పేర్లతో అక్రమ ఇసుక రవాణా చేసే వారికి పెద్ద పండుగ గా మారింది. శుక్రవారం ఒకే రోజు పాత తాండూరు కగ్నా నది నుంచి సుమారు 50 నుంచి 60 ట్రాక్టర్లు ఇసుక రవాణా జరిగింది. ఈ క్రమంలో అక్కడికి వెళ్లిన స్థానికులు, విలేకరులు ఇసుక ట్రాక్టర్ల ఇసుక రవాణా తీరును పరిశీలించగా ప్రతి ఒక్కరూ తమకు ఇందిరమ్మ ఇళ్ల పేరు మీద ఉన్న ఇసుక రవాణా పర్మిషన్లను పోన్ లో చూపిస్తున్నారు. ఆ పర్మిషన్ లెటర్ లో 2 ట్రాక్టర్ల ఇసుక రవాణాకు ,4 టాక్టర్లకు ఇసుక రవాణా కు 2 రోజులపాటు నది నుంచి ఇసుకను తరలించేందుకు ట్రాక్టర్ నంబర్, ట్రాలీ నెంబర్ ను పొందుపరిచి జారీ చేశారు. అయితే ఇందిరమ్మ ఇళ్లు మొత్తం గ్రామ పరిధిలో కొనసాగుతుంటే ఇసుక ట్రాక్టర్ల లో ఉన్న ఇసుక మాత్రం తాండూరు పట్టణంలో కొనసాగుతున్న పలు నిర్మాణాల ముందు ,డంపింగ్ యార్డ్ లలో ఇసుక నిల్వలు కనిపిస్తున్నాయి. ఇలా రోజుకు రెండు ట్రాక్టర్ల కాకుండా అక్రమంగా రెండు రోజులలో సుమారు 5 నుంచి 10 ట్రాక్టర్లను ఒక్కొక్క వ్యక్తి అక్రమ రవాణా చేస్తున్నారు. ఈ విషయం పై ప్రభుత్వ యంత్రాంగ అధికారులు కూడా దృష్టి పెట్టడం లేదు, దీంతో ఇసుక అక్రమార్కుల కు ఇచ్చుకో- పుచ్చుకో- దంచుకో అన్నట్లుగా వ్యవహారం నడుస్తున్నట్లుగా తెలుస్తుంది. మరి ఇంత ఇసుకగా నది నుంచి బయటికి వస్తె ఎన్ని ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం అయ్యాయో ప్రభుత్వ అధికారులు, అధికార పార్టీ నాయకులు లెక్కలు చెప్పాలని పలువురు విమర్శిస్తున్నారు.



పోన్ లో పర్మిషన్ లెటర్





వాహనాలను ఆపిన స్థానికులు

## వ్యాపారస్తులు బీసీ బంద్కు స్వచ్ఛందంగా మద్దతు ఇవ్వాలి.

**బీసీ జేఏసీ నాయకుల వినతి**







**తాండూరు అక్టోబర్ 16 (రిపబ్లిక్ న్యూస్)**

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలనే డిమాండ్తో బీసీ జేఏసీ ఆధ్వర్యంలో అక్టోబర్ 18వ తేదీ శనివారం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించబోయే బీసీ బంద్ కార్యక్రమానికి మద్దతు ఇవ్వాలని తాండూర్ పట్టణంలోని పలు సంఘాలు, సంస్థలకుబీసీ జేఏసీ నాయకులు కందుకూరి రాజ్ కుమార్ మరియు ఈడిగ శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో, తాండూర్ పట్టణంలోని టిఎస్ఆర్టిసి. ఎండి సురేష్ , ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్, ప్రైవేట్ జూనియర్ కాలేజీ యాజమాన్యం , క్లాత్ మర్చంట్ , రెడీమేడ్ మర్చంట్, అసోసియేషన్, గ్రేయిన్ %డ% సీడ్స్ అసోసియేషన్, థియేటర్ యాజమాన్యం ప్రతినిధులను కలసి వినతి చేసారు.ఈ సందర్భంగా పలువురు బంద్కు పూర్తి మద్దతు తెలియజేస్తూ, సామాజిక న్యాయం కోసం బీసీల పోరాటంలో భాగస్వాము అవుతాము అని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో టిజిఎస్ మాజీ కౌన్సిలర్ సాంబూరి సోంశంకర్, బీసీ సంఘం సీనియర్ నాయకులు సయ్యద్ సుకూర్, విద్యావంతుల వేదిక నాయకులు పర్యాద రామకృష్ణ, బీసీ సంఘం నాయకులు లక్ష్మణ చారి, శివకుమార్, పరమేష్, విజయలక్ష్మి, నర్సమ్మ, మంజుల, వివేక్, కిరణ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ హెచ్ ఎం ఉద్యోగులకు వేతనాలు ఇవ్వకుంటే ఉద్యమం తప్పదు

**వేతనాలు అందక పస్తులు ఉంటున్న ఉద్యోగుల కుటుంబాలు -ఉద్యోగులపై కనికరం చూపుని ప్రభుత్వం**

**పెండింగ్లో ఉన్న ఎన్ హెచ్ ఎమ్ ఉద్యోగులకు వేతనాలు ఇవ్వాలి -మెడికల్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి యాదగిరి డిమాండ్**



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 15( రిపబ్లిక్ న్యూస్)**

జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న ఎన్ హెచ్ ఎం ఉద్యోగులకు పెండింగ్లో ఉన్న 2 నెలల వేతనాలు విడుదల చేయాలని ఈరోజు సీఐటీయూ ఆధ్వర్యంలో స్థానిక డి ఎం ఎం హెచ్ వో కార్యాలయంలో ఏవో శ్రీవారి గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగిందిఈ సందర్భంగా మెడికల్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఎం యాదగిరి మాట్లాడుతూ ఎన్ హెచ్ ఎం పరిధిలో పని చేస్తున్న అర్బన్ హెల్త్, ఏఎన్ఎం, స్టాఫ్ నర్స్, ల్యాబ్ టెక్నీ, ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం గత 2 నెలల నుండి పెండింగ్లో ఉన్న వేతనాలు ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆయన అన్నారు ఉద్యోగులందరికీ 2 నెలల వేతనం పి.ఆర్.సి. ఏరియర్స్ వెంటనే విడుదల చేయాలని, ఆయన ప్రభుత్వానికి డిమాండ్ చేశారు 2018లో 510 జీ.వో.లో నష్టపోయిన 4000 కుటుంబాలకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని నష్టపోయిన ఉద్యోగుల వారి ఎన్ హెచ్ ఎం. ఉద్యోగులు అర్బన్ హెల్త్ సెంటర్ లోపనిచేస్తున్న పబ్లిక్ హెల్త్ మేనేజర్, అకౌంటెంట్, ఎం.ఎన్.ఓ, వాచ్ మెన్, స్వీపర్, బ్లాక్ లెవెల్ అకౌంటెంట్స్, బస్తీ దావఖన సపోర్టింగ్ స్టాఫ్, ఎస్.ఎన్. సి.యు. డాటా ఎంట్రీ ఆపరేటర్, డిస్ట్రిక్ ఎర్లీ ఎంట్రవెన్షన్ సెంటర్ లో డెంటల్ టెక్నీషియన్ సోషల్ వర్కర్, ఆర్.కే.ఎస్.కే. మరియు న్యూట్రిషన్ కౌన్సిలర్, ఎన్.సి.డి. కౌన్సిలర్, ఓ.టి. టెక్నీషియన్/ ఓ.టి అసిస్టెంట్, ఎస్.ఎన్.సి యు సపోర్టింగ్ స్టాప్, బ్లడ్ బ్యాంక్ లో డి.ఈ.ఓ, డ్రైవర్స్ టీ. - హబ్ డాటా ఎంట్రీ ఆపరేటర్, ల్యాబ్ అటెండర్, పి.హెచ్.సి. డాటా ఎంట్రీ ఆపరేటర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కాంటిజెంటీ వర్కర్స్, ఎన్.ఆర్.సి. సపోర్టింగ్ స్టాఫ్ , ఆయుష్ ఎస్.ఎన్.ఓ / ఎం.ఎన్.ఓ. , ఎం.సి. హెచ్. స్టాప్, ఫిజియోథెరపిస్ట్, ఎస్. టి. ఎల్.ఎ స్.టీ.బీ. ఆల్ క్యాడర్స్, లేప్రోసి ఆల్ డిపార్ట్మెంట్ సూపర్వైజర్స్, అండ్ వీరందరికీ తక్కువ వేతనం వస్తున్నాయి వీరందరూ కూడా 510 జీవోలో మిస్ అయినవాళ్లు ఉ ద్యోగులందరికీ రెగ్యులర్ ఉద్యోగుల యొక్క బేసిక్ వేతనం అమలు చేయాలి, మహిళా ఉద్యోగులకు 180 రోజులు వేతనంతో కూడిన సెలవులు మంజూరు చేయాలి, ప్రతినెల 1వ తేదీ లోపు వేతనాలు చెల్లించాలి ఆయన ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఎన్.హెచ్.ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరికీ కూడా ప్రక్షాళన చేసి రెగ్యులరైజ్ చేయాలని నేషనల్ హెల్త్ మిషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల పర్మనెంట్ చేయాలని ఆయన ప్రభుత్వానికి డిమాండ్ చేశారు లేనిపక్షంలో పెద్ద ఎత్తున పోరాటం నిర్వహిస్తామని ఆయన ప్రభుత్వానికి హెచ్చరించారు ఈ కార్యక్రమంలో తెలంగాణ యునైటెడ్ మెడికల్ %డ% ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు, రాజు కే,సదానందం నాయకులు విజయ్ శంకర్ రాజు తదితరులు పాల్గొన్నారు





# శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారిని

# దర్శించుకున్న ప్రధాని నరేంద్ర మోడీ

**ప్రధాని మోడీతో పాటు స్వామివారిని దర్శించుకున్న**
**రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్.**
**పూర్ణకుంభంతో స్వాగతం పలికిన ఆలయ అర్చకులు.**
**మల్లికార్జున స్వామి వారికి బిల్వార్చన, రుద్రాభిషేకం పూజలు నిర్వహించిన ప్రధాని.**
**శ్రీ చక్రానికి కుంకుమార్చన చేసిన ప్రధాని.**
**8 వేల మంది శివ సైనికులు కాషాయ వస్త్రధారణతో ప్రధానికి ఘన స్వాగతం.**





**నంద్యాల బ్యూరో, అక్టోబర్ 18,(రిపబ్లిక్ న్యూస్):** భారత ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారు భ్రమరాంబ గెస్ట్ హౌస్ నుండి బయలుదేరి నంది మండపం సర్కిల్ ద్వారా దేవాలయ ప్రాంగణంలోని గంగాధర మండపం వైపు పయనమయ్యారు.

నంది మండపం సర్కిల్ నుండి గంగాధర మండపం వరకు మార్గమంతా దాదాపు 8,000 మంది శివసేవకులు కాషాయ వస్త్రధారణలో నిలబడి హర హర మహాదేవ అంటూ ప్రధానమంత్రి గారికి ఘన స్వాగతం పలికారు.దేవస్థానం ప్రధాన ద్వారం వద్ద వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి భారత ప్రధానమంత్రి, రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి గార్లకు విభూతి, కుంకుమ ధరింపజేసి ప్రదక్షిణాకార మార్గంలో ఆలయ అంతర్భాగానికి ఆహ్వానించారు.అనంతరం మొదట ధ్వజస్తంభ నమస్కారం, శివ సంకల్పం, అనంతరం రత్నగర్భ గణపతి పూజ నిర్వహించారు. తరువాత మూలవిరాట్ శ్రీ మల్లికార్జున స్వామి జ్యోతిర్లింగానికి ఏకవార రుద్రాభిషేకం, బిల్వార్చన, పుష్పార్చన, మహా మంగళ హారతి, మంత్రపుష్పాలతో భక్తిశ్రద్ధలతో దర్శనం చేశారు. తదుపరి నందీశ్వర దర్శనం చేసి, అర్చకులచే స్వామివారి తీర్థప్రసాదాలను స్వీకరించారు.అనంతరం సరస్వతి నది అంతర్వాహినిగా ప్రసిద్ధి చెందిన మల్లికాగుండం వద్ద శ్రీ స్వామివారి గర్భాలయ శిఖర దర్శనం చేసుకున్నారు.ఆ తర్వాత ప్రధానమంత్రి గారు శ్రీ భ్రమరాంబ అమ్మవారి ముఖ మండపంలో ఆదిశంకరాచార్యులు ప్రతిష్ఠించిన శ్రీ చక్రమునకు ఖడ్గమాలతో కుంకుమార్చన నిర్వహించి, షోడశోపచార పూజలు భక్తిశ్రద్ధలతో ఆచరించారు. అనంతరం అమ్మవారి హారతి స్వీకరించారు.తరువాత వేదాశీర్వచన మండపంలో వేద పండితులు చతుర్వేద ఆశీర్వచనం చేసి, అమ్మవారి తీర్థప్రసాదాలను ప్రధానమంత్రి గారికి సమర్పించారు.ఈ సందర్భంగా ప్రధానమంత్రికి శ్రీ స్వామి, అమ్మవార్ల చిత్రపటాలు మరియు శేష వస్త్రాలను రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు, ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు గౌరవ ప్రద భారత ప్రధానమంత్రి గారికి అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్రీమతి జి. రాజకుమారి గణియా గారు, జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షెరాన్ గారు, జాయింట్ కలెక్టర్ శ్రీ సి. విష్ణు చరణ్ గారు, అడిషనల్ ఐజి ఆకే రవి కృష్ణ, పోలీసు ఉన్నతాధికారి అధి రాజ్ సింగ్ రాణా, ఆలయ ఈఓ శ్రీనివాసులు తదితర అధికారులు ప్రధానమంత్రిని అనుసరించి పాల్గొన్నారు.





printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com

# జగిత్యాల్ నుండి ప్రతి రోజు బొంబాయి

# తిరుపతి సికింద్రాబాద్ కు రైళ్లు నడపండి.....

## -జిల్లాకు ధర్మపురి అరవింద్ బండి సంజయ్లు ఇద్దరు ఉన్నరైల్లు తీసుకురావడంలో విఫలం....

## -జగిత్యాల జిల్లా ప్రజల ఆరోపణ

**రాయికల్ పట్టణం,అక్టోబర్ 16, ( రిపబ్లిక్ న్యూస్)**
తెలంగాణలో అన్ని రంగాలలో జగిత్యాల దూసుకుపోతున్న ఎంతోమందిని మంత్రులుగా ఎమ్మెల్యేలుగా ఎంపీలుగా అందించడం జరిగింది జగిత్యాలకు రైలు కూతలో మాత్రం వెనకంజ వేసింది

జగిత్యాల్ ఇంతమంది నాయకులు ఇచ్చినా కరీంనగర్ జిల్లాలో అగ్రస్థానంలో ఉంటూ రైలు కుతలో వెనుక%శీ%జలొఉన్నది
వైశాల్యం లో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఉన్నపెద్ద జిల్లా జగిత్యాల్కంటూ రైలు కుత లేకుంటే మాజీ ప్రధాని పివి నరసింహా రావు ఎట్టకేలకు కరీంనగర్లో ప్రారంభించిన విషయం పాఠకులకు విధితమే
అప్పటివరకు ఉమ్మడి ఆంధ్ర రాష్ట్రంలో ఈ ప్రాంత వెనుకబడి దేష్ ముకులపై ఆధారపడి ఈ ప్రాంతాన్ని వెనుకకు నెట్టేశారు అందుకే జిల్లాలో కరీంనగర్ జిల్లాలో మొట్టమొదటిసారి దేశముకులపై తిరుగుబాటు “"బాంచన్ కాళ్ళు మొక్కుతా"”" అన్న రైతాంగం పోరాటంతో తిరుగుబాటు చేసింది జగిత్యాలలొనే అప్పటినుండి ఈ ప్రాంతాన్ని తీవ్రవాద ప్రభావిత గ్రామాలను అనుకుని ప్రతి విషయంలో ఈ ప్రాంతాన్ని అభివృద్ధి జరుపాలేదు

తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత 1983లో నుండి ఈ ప్రాంతాన్ని అభివృద్ధికి తీసుకొచ్చిన ప్రభుత్వం అప్పటినుండి అభివృద్ధిలో దూసుకుపోతున్నది వ్యవసాయంలో కాని గల్ఫ్ దేశాలకు ఈ ప్రాంతం నుండి లక్షలగల్పులో మంది గల్పులో పని చేసుకుంటూ పెద్ద మొత్తంలో






రూపాయలు సంపాదించారు
అందుకే జగిత్యాల నుండి తిరుపతి ట్రైన్ ప్రతిరోజు అలాగే జగిత్యాల నుండి సికింద్రాబాద్ బైపాస్ కాజీపేట నుండి కరీంనగర్ వయా జగిత్యాల్ కోరుట్ల మెట్పల్లి మోర్తాడ్ నిజామాబాద్ నాందేడ్ మీదుగా బొంబాయి వరకు ప్రతిరోజు రైలు ఉండాలని జగిత్యాల జిల్లా ప్రజలు కోరుతున్నారు
ఇద్దరి ఎంపీలను ఇచ్చిన కరీంనగర్ జిల్లా రెండుసార్లు ఎంపీలు గెలిచిన పండి సంజయ్ ధర్మపురి అరవింద్ రెండుసార్లు గెలిచి వారు చేసింది మాత్రము శున్యం పార్టీ చేతిలో ఉన్న ప్రభుత్వం

వీరు ఎదుటిపార్టీ వారిని తిట్టడంలో ముందంజలో ఉంటారు కాంగ్రెస్ని గాని బిఆర్ స్ గాని తిట్టడము లో ముందున్నారు
కానీ మన ఇంటిని మనం మంచిగా ఉంచుకోవాలని “మన నియోజకవర్గ ఏమిచ్చింది కాదు మనం నియోజకవర్గ నికి మనమేమిచ్చాము అని ప్రశ్నించుకోవాలి” కేవలం రాజకీయ ఒడిదుడుకులతో ప్రధానమంత్రి మోడీని చూసి ఓటు వేయడం తప్ప కరీంనగర్ నిజాంబాద్ జిల్లాలకు ప్రజలు మూరు?లా ఎందుకు మీరు చేసింది ఏంటిది కరీంనగర్ కు నిజామాబాద్ ఏమీ లేదు అభివృద్ధి లో మాత్రము శున్యం మీరు అసెంబ్లీ ఎన్నికల్లో కరీంనగర్ నుండి బండి సంజయ్ కోరుట్ల లో ధర్మపురి అరవింద్ ఇద్దరు ఓడిపోయారు ఆ విషయాన్ని గుర్తు పెట్టుకోవాలి ఇద్దరునాయకులు ? కరీంనగర్ రైల్వే స్టేషన్ అత్యాధునికంగా చేశాము చెప్పుకోవడం సిగ్గుచేటు అది మీరు ప్రభుత్వంలో ఉన్న లేకున్నా కరీంనగర్ రైల్వే స్టేషన్ అభివృద్ధి చెందుతూనే పోతుంది మీరు ఎప్పుడైనా పార్లమెంటు సమావేశలా లో బొంబాయి జగిత్యాల్ నిజామాబాద్ గురించి మాట్లాడిన దాకలాలులేవు
కాజిపేట్ నుండి నిజామాబాద్ వయా బొంబాయి కానీ తిరుపతి జగిత్యాల్ తిరుపతి ట్రైన్ గురించి ఏనాడైనా పార్లమెంటులో ప్రశ్నించారా కేవలం రాజకీయ డ్రామాలు మీరు గెలిచారు అన్నది కాదు మీకు ఓటు వేసే యువకులు మోదీ ప్రధానమంత్రి కావాలని చూశారు తప్ప! మిమ్ములను చూసి ఎవరు యువకులు ఓటు వేయలేదు ఇప్పటినుండి జగిత్యాల్ బొంబాయి కాజీపేట్ జగిత్యాల్ కరీంనగర్ బైపాస్ వరంగల్ తిరుపతి ప్రతిరోజు నడపాలి అలాగే జగిత్యాల నుండి కరీంనగర్ బైపాస్ సుల్తానాబాద్ జమ్మికుంట ఖాజీపేట్ భువనగిరి సికింద్రాబాద్ నడిపించాలని జగిత్యాల యువకులు ముందుండి పోరాడిన యువత ఈ సమస్యను పరిష్కరించకుంటే కరీంనగర్ నిజామాబాద్ సీట్లపై బిజెపి పార్టీ ఆశ వదులుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది
జగిత్యాల జిల్లాలో ఉన్న యువత మహిళలు వయసు మళ్ళిన వారు భారతీయ జనతా పార్టీకి ఓటు వేసే పరిస్థితి లేదు బిజెపి పార్టీ అంటే అందరికీ ఇష్టమే మోదీ ప్రధానిగా ఉండాలని కూడా ఇష్టం కానీ ఇలాంటి పనులు చేయని ధర్మపురి అరవిందు్కు బండి సంజయ్ కుటికెట్ ఇవ్వకుండా వేరే వారికి టికెట్ ఇస్తే ప్రధానంగా ప్రధానమంత్రి మోడీని చూసి ఓటు వేస్తే ఈ రెండు నియోజకవర్గలు బిజెపి పార్టీ గెలిచే అవకాశాలున్నాయి ఇప్పటికైనా బండి సంజయ్ గాని ధర్మపురి అరవింద్ గాని జగిత్యాల ను వీరిద్దరు ఎంపీలు దత్తత తీసుకొని జగిత్యాల నుండి కార్య కలాపాలు నడిపిస్తూ రైళ్ల కొరకు పూర్తి ప్రయత్నం చేయండి అని జగిత్యాల జిల్లా ప్రజలు కోరుతూన్నారు

# బి.ఆర్ గవాయిపై , జరిగిన దాడిని రాజ్యాంగం పైన, ప్రజాస్వామ్యం పైన, జరిగిన దాడిగా భావిస్తూ......

# నిందితున్ని వెంటనే శిక్షించాలి!!

## అడ్వకేట్ కలివేముల సుమిత్ర డిమాండ్





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 16( రిపబ్లిక్ న్యూస్)**
నాడు రాకేష్ కిషోర్ అనే అడ్వకేట్ వేసిన పిటిషన్ పై విచారణ జరుగుతున్న సందర్భంలో వారు వేసిన పిటిషన్ మధ్యప్రదేశ్లోని ఖజురహెూ దేవాలయంలోని ఒక విగ్రహం యొక్క తలలేదు అది విష్ణుమూర్తిగా భావిస్తూ తల అతికించమని కోరగా అది మా పరిధిలో లేదని అది పురావస్తు శాఖకు సంబంధించినది దీనిని మేము విచారించలేము అని చెప్పినప్పటికీ పదేపదే విసిగిస్తున్న సందర్భంలో మీరు భక్తుడే కదా మీ విష్ణుమూర్తిని ప్రార్థించండి అని అనడం జరిగింది.

దీనికి మతోన్మాదులు మతం రంగు పోస్తూ విష్ణుమూర్తిని సనాతన ధర్మాన్ని అవమానించాడు అతడి కారును అడ్డుకోండి దాడులు చేయండి ముఖం మీద ఉమ్మేయండి అంటూ ట్విట్టర్ చేశారు ఇది ముమ్మాటికి రెచ్చగొట్టే చర్య.

రాకేష్ కిషోర్ అనే న్యాయవాది గతంలో ఆర్కియాలజీ డిపార్ట్మెంట్లో పిటిషన్ వేసినప్పటికీ 1958 ప్రాచీన స్థలాలు ప్రాంతాల చట్టం కింద విగ్రహాలను పునర్ నిర్మించడం కుదరదు అని కూడా క్లియర్ గా చెప్పడం జరిగింది అయినప్పటికీ ఆయన సుప్రీంకోర్టులో పిటిషన్ వేయడం అనేది ముమ్మాటికి కోర్టును తప్పు త్రోవ పట్టించడమే ఇది నూటికి నూరు శాతం తప్పు.

ఇదే విషయం బయట రాద్దాంతం చేస్తున్న సందర్భంలో వెంటనే గవాయి గారు మీ మనోభావాలు దెబ్బతింటే నేను క్షమాపణ కోరుతున్నాను అని కూడా వివరణ ఇవ్వడం జరిగింది.
అయినప్పటికీ నిండు సభలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి అయినటువంటి బి.ఆర్ గవాయి పైన బూట్లతో దాడి చేయడం చాలా నేరం.

ఇది పూర్తిగా రాజ్యాంగం పైన ,పార్లమెంటరీ వ్యవస్థ పైన, ప్రజాస్వామ్యం పైన దాడిగానే భావిస్తూ ....అతడిని వెంటనే విచారించి ,శిక్షను విధించాలి. లేకుంటే భారత రాజ్యాంగం, ఏకీకృత న్యాయవ్యవస్థ పూర్తిగా నిర్వీర్యం అయిపోతుంది . ?? భారత ప్రభుత్వం వెంటనే అతడిపై %ఖీ×=% చేసి, అరెస్టు చేసి వెంటనే శిక్షించాలి!! ? లేదంటే దేశవ్యాప్త ఉద్యమం మొదలైతుంది. ఒక అడ్వకేట్ గా న్యాయస్థానంలో భాగస్వామిగా ఉన్నటువంటి నేను ...వ్యక్తిగతంగా ,చట్టపరంగా దీనిని పూర్తిగా ఖండిస్తున్నాను. భారతదేశం అనేది “సెక్యులర్ కంట్రీ “అని భారత రాజ్యాంగ ప్రవేశికలో రాసుకున్నాము. ఇక్కడ ఒక మతం వారు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై దాడి చేయడం అనేది “తీవ్రవాదుల కంటే” భయంకరమైన చర్య.
?? బాధితుడు కనీసం క్షమాపణ కూడా చెప్పకుండా ఈ దాడిని సమర్థించుకోవడం సిగ్గుమాలిన చర్య.
స్వయంగా అంబేద్కర్ ప్రధాన అనుచరుడిగా ఉన్నటువంటి కుటుంబ నేపథ్యం కలిగిన దళిత , బహుజన సామాజిక వర్గం నుండి వచ్చిన %దీ=% గవాయి భారతదేశంలో అత్యున్నత న్యాయస్థానంలో అత్యున్నత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ఉండడం జీర్ణించుకోలేక ..మనువాది రూపంలో ఉన్న రాకేష్ కిషోర్ దాడి చేయడం అనేది యావత్ అంబేద్కర్ వాదులు అందరం, మానవతావాదులం అందరం సమసమాజాన్ని కోరుకునే వారందరం దీనిని తీవ్రంగా ఖండిస్తున్నాము.

దళితులు విద్యకు, ఉద్యోగాలకు, సమాజానికి దూరంగా ఉండాలి అని కోరుకునే మనువాదులు భారత రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేయడంలో ...దళితులు చదువుకుంటే అత్యున్నత హెూదాలో ఉంటే ఓరవలేక తట్టుకోలేక ఈ చర్యలకు పాల్పడుతున్నారని ,ఇది నిజంగా సంఘ వ్యతిరేక చర్యగా భావిస్తూ... రాకేష్ కిషోర్ ను వెంటనే శిక్షించాలి అని ఒక అడ్వకేట్ గా ఈ చర్యను తీవ్రంగా ఖండిస్తున్నాను. లేదంటే మా యొక్క కార్యాచరణ రూపొందించుకోవాల్సి వస్తుంది తస్మాన్ జాగ్రత్త !!



అడ్వకేట్ కలివేముల సుమిత్ర

# ప్రభుత్వానికి దక్కని ఊరట

### బిసి రిజర్వేషన్లపై స్పెషల్ లీవ్ పిటిషన్పై విచారణకు సుప్రీం తిరస్కరణ

### పాత పద్ధతిలోనే ఎన్నికలకు వెళ్లాలని సూచన

### హైకోర్టు విచారణపై జోక్యం చేసుకోలేమన్న ధర్మాసనం

### 50శాతం మించి రిజర్వేషన్లను ఆమోదించలేమని వ్యాఖ్య

### ప్రభుత్వం తదుపరి కార్యాచరణపై ఉత్కంఠ




న్యూఢిల్లీ,**అక్టోబర్ 16( రిపబ్లిక్ న్యూస్)**
సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వానికి చుక్కెదురైంది. బీసీ రిజర్వేషన్లపై రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్ ఎస్ఎల్పీని సర్వోన్నత న్యాయస్థానం కొట్టేసింది. 50 శాతం రిజర్వేషన్లతోనే ఎన్నికలకు వెళ్లండని ప్రభుత్వానికి సుప్రీంకోర్టు సూచించింది. పాత రిజర్వేషన్లతో ఎన్నికలకు వెళ్లాలని సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించింది. సుప్రీంకోర్టు ఆదేశాలతో సంబంధం లేకుండా తదుపరి విచారణ చేపట్టాలని ధర్మాసనం హైకోర్టుకు సూచించింది. స్థానిక ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల అంశంపై తెలంగాణ ప్రభుత్వం దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్ను విచారణకు సుప్రీంకోర్టు నిరాకరించింది. ఈ అంశం హైకోర్టులో పెండింగ్లో ఉన్నందున విచారణకు స్వీకరించలేమని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. తమ ఆదేశాలతో సంబంధం లేకుండా తదుపరి విచారణ చేపట్టాలని.. మెరిట్స్ ప్రకారం విచారించాలని హైకోర్టుకు సూచించింది. కావాలనుకుంటే పాత రిజర్వేషన్ల ఆధారంగా స్థానిక ఎన్నికలకు వెళ్లవచ్చని పేర్కొంది. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ జారీ చేసిన జీఓ 9పై హైకోర్టు విధించిన స్టేను సవాల్ చేస్తూ తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టులో ఎస్ఎల్పీ దాఖలు చేసిన విషయం తెలిసిందే. హైకోర్టు ఈ నెల 9న జారీచేసిన మధ్యంతర ఉత్తర్వులను సవాల్చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం 13వ తేదీన పిటిషన్ దాఖలుచేసింది. అత్యవసర పరిస్థితుల దృష్ట్యా 16, 17వ తేదీల్లో ఏదో ఒకరోజు ఈ అంశంపై విచారించాలని మంగళవారం సుప్రీంకోర్టు రిజిస్ట్రార్ ముందు మెన్షన్ చేసింది. రాష్ట్ర ప్రభుత్వం కోరినట్లుగానే రిజిస్ట్రీ ఈ కేసును గురువారం విచారణ జాబితాలో చేర్చింది. అయితే సుప్రీంకోర్టు దీనిపై విచారణకు నిరాకరించింది. ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్పై జస్టిస్ విక్రమ్నాథ్, జస్టిస్ సందీప్ మెహతాతో కూడిన ధర్మాసనం గురువారం విచారణ జరిపింది. రాష్ట్ర ప్రభుత్వం తరపున అభిషేక్ సింఘ్వీ వాదనలు వినిపించారు. రిజర్వేషన్లు 50 శాతం మించొద్దనే అభిప్రాయం సరికాదన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో కులగణన సర్వే జరిగిందని, ప్రభుత్వం ఇంటింటి సర్వే చేసి లెక్క తేల్చిందని సర్వోన్నత న్యాయస్థానంకు వివరించారు. రిజర్వేషన్ల పెంపుపై అసెంబ్లీలో అన్ని పార్టీలు ఏకాభిప్రాయం వ్యక్తం చేశాయని, 3 నెలలు దాటినా బిల్లుపై గవర్నర్ నిర్ణయం తీసుకోలేదని అభిషేక్ సింఘ్వీ వాదించారు. రిజర్వేషన్లు 50 శాతం మించొద్దన్న తీర్పులు స్పష్టంగా ఉన్నాయని, కృష్ణమూర్తి జడ్జిమెంట్ ఈ విషయాన్ని స్పష్టంగా చెప్పిందని ప్రతివాది లాయర్ వాదనలు బలంగా వినిపించారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్ను సుప్రీంకోర్టు తిరస్కరించింది. హైకోర్టులో పెండింగ్లో ఉండటంతో విచారణకు స్వీకరించలేమని స్పష్టం చేసింది. కావాలనుకుంటే పాత రిజర్వేషన్ల ఆధారంగా స్థానిక ఎన్నికలకు వెళ్లవచ్చని పేర్కొంది. సుప్రీంకోర్టు నిర్ణయంతో రాష్ట్ర ప్రభుత్వం తదుపరి తీసుకునే చర్యలపై అందరిలో ఉత్కంఠ నెలకొంది. కేబినెట్ భేటీలో ఈ అంశంపై చర్చించే అవకాశాలు ఉన్నాయి.

# స్వీట్ షాపులపై ఫుడ్ సేఫ్టీ అధికారుల దాడులు

## దీపావళి కోసం నాసిరకం స్వీట్లు గుర్తింపు

హైదరాబాద్,**అక్టోబర్ 16( రిపబ్లిక్ న్యూస్)** దీపావళి పండుగ సందర్భంగా హైదరాబాద్ నగరంలో స్వీట్ షాపులపై జీహెచ్ఎంసీ, ఫుడ్ సేఫ్టీ అధికారులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. నగరంలోని 43 స్వీట్ షాప్స్ లో 3 రోజుల పాటు అధికారులు ఫుడ్ సేఫ్టీ స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. గడువు ముగిసిన పదార్థాలు స్వీట్ల తయారీలో వాడుతున్నట్లు గుర్తించారు. స్వీట్ షాప్ లో అమ్మే వస్తువులకు ఎలాంటి లేబెల్, ఎక్స్ పైరీ డేట్ లేదని అధికారులు తెలిపారు. మిఠాయిలల్లో ప్రమాదకరమైన సింథటిక్ ఫుడ్ కలర్స్ వాడుతున్నట్లు నిర్ధారించారు. వంటశాలలు అపరిశుభ్రంగా ఉన్నట్లు గుర్తించారు. దీపావళి గిరాకీ ఎక్కువగా వస్తుందని నాసిరకంగా టన్నుల కొద్దీ స్వీట్స్ తయారు చేస్తుండటంతో ఫుడ్ పాయిజన్ అయ్యే అవకాశం ఉందని ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్లు హెచ్చరించారు. నిబంధనలు పాటించని స్వీట్ షాప్స్ కి నోటీసులు, భారీ పెనాల్టీలు విధించినట్లు తెలిపారు.